మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన వరికెల




నవతెలంగాణ-నడికూడ

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందిన టీబీసీఎస్ఎస్ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నాయిని భరత్ నాన్నమ్మ నాయిని నరసమ్మ కుటుంబ సభ్యులను టీబీసీ సంఘం రైతు విభాగం అధ్యక్షులు వరికెల కిషన్ రావు, ఆరే సంక్షేమ సంఘం నడికుడ మండల అధ్యక్షులు లోకేటి నగేష్, బీసీ జిల్లా నాయకులు నర్సింగరావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు, రైతు విభాగం నాయకులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ



1

హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

ఆదివారం 23 ఏప్రిల్ 2023

ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి

ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలి
ఘనంగా సిపిఐ (ఎంఎల్) ఆవిర్భావ దినోత్సవం
రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా





నవతెలంగాణ-హసన్‌పర్తి

బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్య దర్శి మామిండ్ల రమేష్ రాజా పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని చింతగట్టు క్యాంపు సమీపంలో ఏర్పాటుచేసిన సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో పార్టీ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా నాయకులు గోల్కొండ కుమార్, దామెర సుదర్శన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్రకార్యదర్శి రమేష్ రాజా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో ఫాసిస్ట్ ప్రమాదం పెరిగిందని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని, ఆదాని అంబానీల కోసం పాలకులు పనిచేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని, భారతదేశాన్ని హిందూ రాష్ట్రంగా ప్రకటించేందుకు మతతత్వ శక్తులు పూనుకుంటున్నాయని ఆయన తెలిపారు. రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం, పౌర, ప్రాథమిక హక్కులను ప్రజలకు దూరం చేయబడుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఫాసిస్ట్ శక్తులకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని ఆయన చెప్పారు. అమరవీరులు కలలుగన్న సమాజాన్ని నిర్మించడం కోసం పార్టీ కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని కోరారు.

సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ లో వామపక్ష ఉద్యమ నాయకులు, ట్రేడ్ యూనియన్ సీనియర్ నాయకుడు రొయ్యల రాజు సారధ్యంలో 20 కుటుంబాలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా, రాష్ట్ర కమిటీ సభ్యులు మారేపల్లి మల్లేష్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో లింగయ్య, చింతం బాబు, టేకుల తిరుపతి, కే. విజయ వర్ధన్ రెడ్డి, డి రమేష్, కే రమేష్, సిహెచ్ శ్యామ్, పి సునీల్, అశోక్, బాబురావు తదితరులు చేరారు.

తొలుత సిపిఐ (ఎంఎల్) 54వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా అరుణ పతకాన్ని లిబరేషన్ మండల కార్యదర్శి గోల్కొండ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మార్క్సిస్టు మహానీయుడు కామ్రేడ్ లెనిన్, ఇతర అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆకునూరి జగన్, కిరణ్ కడారి, గ్యార ప్రమీల, పద్మ, స్వరూప, 150 మంది పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాయుద్ధ పంథాయే ఈ దేశ విముక్తి మార్గం

కాశిబుగ్గ : సామ్రాజ్యవాద పెట్టుబడిదారుల దోపిడీకి వ్యతిరేకంగా జరిగే సాయుధ, వ్యవసాయక విప్లవం ద్వారానే ఈ దేశ ప్రజలకు నిజమైన స్వేచ్ఛ, స్వాతంత్రం లభిస్తుందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు గంగుల దయాకర్ అన్నారు. సిపిఐ ఎంఎల్ పార్టీ 54వ ఆవిర్భావ దినోత్సవం, రష్యా విప్లవ నేత కామ్రేడ్ లెనిన్ 153వ జయంతి వేడుకలను శనివారం నగరంలోని ఖిలా వరంగల్ పడమర కోట వద్ద న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ దేశంలో బడా భూస్వాములు పెట్టుబడుదారులు సామ్రాజ్యవాదులతో మిలాఖత్ ఐ పీడిత ప్రజల సంపద శ్రామిక వర్గాల శ్రమను దోచుకుంటున్నారన్నారు. నేడు కొంతమంది ఈ దేశ విముక్తికి నూతన ప్రజాస్వామ్య విప్లవం అవసరం లేదని అంటూ రాజకీయ స్వాతంత్ర్యం వచ్చిందని చెబుతున్నారన్నారు. కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు రాచర్ల బాలరాజు, బండి కోటేశ్వరరావు, గంద్రాతి హరి బాబు, కష్ట సంజీవ అక్బర్ ఇనుముల కృష్ణ, కుమారస్వామి, పాపయ్య, సాంబయ్య , రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ప్రజాతంత్ర విప్లవంకై పోరాడుదాం

నెక్కొండ : దేశంలో ప్రజల మౌలిక సమస్యలైన పేదరికం నిరుద్యోగం సామాజిక ఆర్థిక అసమానతలు రూపుమాపడంలో 75 ఏళ్ల భారత పార్లమెంటరీ పాలన పూర్తిగా విఫలమైందని సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రన్న అన్నారు. శనివారం నెక్కొండ మండల కేంద్రంలో ప్రజాపంథా ఆధ్వర్యంలో రష్యా విప్లవ రథసారథి కామ్రేడ్ లెనిన్ 153వ జయంతి, సిపిఐ ఎంఎల్ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రజాపంథా పార్టీ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా చంద్రన్న మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ,రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో పౌరుల ప్రజాస్వామిక హక్కులకు, ప్రశ్నించే గొంతులకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని తీవ్రంగా ఆక్షేపించారు. మోడీ ప్రభుత్వం దేశ సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడిదారీ కంపెనీలకు కారు చవకగా అమ్ముతూ దేశ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న దేశద్రోహకర విధానాలను దేశభక్తియుత పౌరులందరూ ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.

దేశాన్ని దోచుకుంటున్న సామ్రాజ్యవాదులకు, వీరికి సహకరిస్తున్న భారత పాలకవర్గాలకు వ్యతిరేకంగా పోరాడాలని కులం మతం దోపిడి పీడన అణచివేత లేని సమ సమాజాన్ని స్థాపించుకోవడానికి ప్రజలంతా విప్లవోద్యమంలో భాగస్వాములై నూతన ప్రజాతంత్ర విప్లవాన్ని సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం.ఎల్ ప్రజాపంథా వరంగల్ జిల్లా నాయకులు చిర్ర సూరి, నర్సంపేట డివిజన్ కార్యదర్శి కొడెం సారంగం,చెన్నారావుపేట నెక్కొండ మండలాల సంయుక్త కమిటీ కార్యదర్శి అడ్డూరి రాజు, నర్సంపేట డివిజన్ నాయకులు కత్తుల కొమరయ్య, మల్లన్న,ధార లింగన్న, రామ్ సింగ్ కమలమ్మ ,జ్యోతి, రామలక్ష్మి సర్వజన, విటల్, బాలరాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్సీ



నవతెలంగాణ-కమలాపూర్

మండలంలో, కేటీఆర్ చేసిన పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ముదిరాజ్ కులస్తుల పెద్దమ్మ గుడి, పద్మశాలి సంఘం కమ్యూనిటీ హాల్, గౌడ కులస్తుల కమ్యూనిటీ హాల్ ల, పనులను, కలెక్టర్ తో పాటు ఎమ్మెల్సీ విప్ పాడి కౌశిక్ రెడ్డి శనివారం పరిశీలించారు. కుల సంఘాల పనులకు టెండర్లు పూర్తయినట్లు పనులు త్వరగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కమలాపూర్ పర్యటనలో భాగంగా కమలాపూర్ సిహెచ్ సి నీ,ఆకస్మిక తనిఖీ చేసి సూపరిండెంట్ ఎక్కడ అని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి సిబ్బందిని ప్రశ్నించారు.ఆసుపత్రి లో రోగులను, డాక్టర్ల పనితీరును అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. ఆస్పత్రి సిబ్బంది డాక్టర్లు సమయపాలన పాటించడం లేదని , సూపరిండెంట్ నిర్లక్ష్యంతో, వైద్యం సరిగ్గా అందడం లేదని రోగులు ఆవేదన వ్యక్తం చేశారు.ఆస్పత్రిలో డ్యూటీలో ఉన్న డాక్టర్ యూనిఫామ్ లేదని కలెక్టర్ డాక్టర్ పై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పలువురు సూపరిండెంట్ నిర్లక్ష్యపు ధోరణిపై కలెక్టర్ కు, విన్నవించారు. రెండు మూడు రోజులలో సూపరిండెంట్ పై తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు.

వరంగల్ సీపీని కలిసిన ప్రీతి కుటుంబసభ్యులు

పోస్టుమార్టం నివేదికపై అభ్యంతరం ..?

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



వరంగల్ పోలీసు కమిషనర్ ఏవీ రంగనాధ్‌ను పీజీ మెడికల్ విద్యార్థిని ప్రీతి తండ్రి నరేందర్‌తోపాటు ఆమె సోదరుడు కలిశారు. శనివారం మధ్యాహ్నం ఈ మేరకు పోలీసు కమిషనర్‌ను కలిసి ప్రీతి పోస్టుమార్టం నివేదికపై అనుమానాలను వ్యక్తం చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. శుక్రవారం ప్రెస్‌మీట్‌లో పోలీసు కమిషనర్ ఏవీ.రంగనాథ్ ప్రీతిది ఆత్మహత్యేనని, ఈ మేరకు ఫోరెన్సిక్, పోస్టుమార్టం నివేదికలు స్పష్టం చేసినట్లు పేర్కొన్న నేపథ్యంలో ప్రీతి కుటుంబసభ్యులు వరంగల్ పోలీసు కమిషనర్‌ను కలవడం ఆసక్తికరంగా మారింది. పోలీసు కమిషనర్ రంగనాథ్ ప్రీతిని సైఫ్ వేధించడం వల్లే ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్నట్లు స్పష్టం చేశారు. పోస్టుమార్టం నివేదికలో ప్రీతి ఆత్మహత్య చేసుకుందని పేర్కొనడంపై ప్రీతికుటుంబసభ్యులు పోలీసు కమిషనర్‌తో చర్చించినట్లు సమాచారం. పోస్టుమార్టం నివేదికపై ప్రీతి కుటుంబసభ్యులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిసింది. సిపిని కలిసిన సందర్భంలో వరంగల్ ఏసిపి బోనాల కిషన్, ఇన్స్‌పెక్టర్లు మల్లేశ్ తదితరులున్నారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని వడ్లకొండ గ్రామానికి చెందిన నేలం సాయిలు (51) శనివారం ఉదయం కొంపల్లి దేవేందర్ రావు మామిడితోటలో చెట్టుకుఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై డి.దేవేందర్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం నాళ్ళం సాయిలుకు ఇద్దరు భార్యలు,వారిద్దరూ కూడా చనిపోయారు. ఇద్దరు భార్యలకు ఇద్దరు కొడుకులు జన్మించారు. వారిద్దరూ వారి అమ్మవారి ఇంట్లోనే ఉంటున్నారు. ఇతను ఒంటరిగా గ్రామంలో జీవిస్తూ తనతల్లితోపాటు కలిసి ఉంటున్నాడు. ఈ క్రమంలో అతను బాగా తాగుడుకు బానిసైనాడు. అదే క్రమంలో ఇతనికి పక్షవాతంతో అనారోగ్య కారణాలవల్ల కొన్ని రోజులు హాస్పిటల్‌లో చికిత్స తీసుకున్నాడు. ఈ క్రమంలో అతని బాగోగులు చూసుకోవడానికి ఎవరు లేక పోవడంతో ఒంటరితనంతో బాధపడి చెట్టుకు ఉరి వేసుకుని చనిపోయినట్లు మృతుని తల్లి నాళ్ళం కౌసల్య ఫిర్యాదు మేరకు ఎస్సై దేవేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రైతాంగానికి అందుబాటులో కొనుగోలు కేంద్రాలు...

ఏఎంసి చైర్మన్ బొల్లబోయిన రాధా రవి యాదవ్



నవతెలంగాణ-ఆత్మకూర్

ఆరుగాలం శ్రమించే రైతాంగ సంక్షేమం కోసం అందుబాటులోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర అందించడమే మా లక్ష్యంగా పెట్టుకున్నామని ఆత్మకూరు మార్కెట్ చైర్మన్ బొల్లబోయిన రాధా రవి యాదవ్ అన్నారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ బొల్లబోయిన రాధా రవియాదవ్ మాట్లాడుతు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సహకారం తో ఆత్మకూరు, దామెర,హసన్ పర్తి మండలాల రైతులకు రవాణ ఖర్చులు తగ్గించడం కోసం వారికీ అందుబాటులోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. రైతులకు సకల సౌకర్యాలు మార్కెట్ లో కల్పించడమే బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. అందులో భాగంగానే మక్కజొన్నలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలను రైతులకు అందిస్తూ రైతు పక్షపాతిగా నిలిచారన్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రభుత్వం నుండి అనేక పథకాలను తీసుకొచ్చి రైతులకు అందించిన ఘనత ఎమ్మెల్యేకే దక్కుతుందన్నారు. ఆత్మకూరు మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేసి రైతులకు సకల సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. ఎనుమాముల మార్కెట్ తరువాత ఆత్మకూరు మార్కెట్ ని అన్ని విధాలుగా అభివద్ధి చేయడంలో ఎమ్మెల్యే సహకారం మరువలేనిదని అన్నారు. రైతులు పండించిన పంటలను నిల్వచేసుకునేందుకు కోట్లాది రూపాయలతో గోదాములను నిర్మించడం వల్లనే రైతులకు ఎంతో ఉపయోగం పడుతుందని అన్నారు. అదనపు గోదాముల నిర్మాణం కూడా చేసేందుకు ఎమ్మెల్యే అండతో ప్రభుత్వం నుండి నిధులు తెస్తామని అన్నారు.

ఆత్మీయ సమ్మేళనం ఐక్యమత్యానికి నిదర్శనం



నవతెలంగాణ-రాయపర్తి

బిఆర్ఎస్ పార్టీ ఆత్మీ య సమ్మేళనాలు పార్టీ ఐక్య మత్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్ అన్నారు. బంధనపల్లి, కొత్తూరు, ఏకే తండా, సూర్య తండా పరిధిలో నేడు జరిగే ఆత్మీయ సమ్మేళనానికి శనివారం ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళన సభలను ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు సోదర భావంతో మెదులుతు విజయవంతం చేయాలన్నారు. ఆత్మీయ సమ్మేళనం సభకు ప్రజలు, పార్టీ కార్యకర్తలు బాధ్యతాయుతంగా తరలి రావాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గూర్చి, ప్రభుత్వం చేపట్టబోయే పథకాల గూర్చి వివరించడం జరుగుతుందన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సభలోపాల్గొని ప్రతిఒక్కరితో ముచ్చటించి వారి బాగోగులు తెలుసుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కందికట్ల స్వామి, అమ్మి, రంగమ్మ, ఎంపీటీసీ రాదమ్మ రాజయ్య, పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గుగులోత్ జాజు నాయక్, జిల్లా రైతు బంధు సమితి డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి, మాలోత్ వసుంధర్, గారే కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

భద్రకాళి ఆలయంలో కళ్యాణ్ ఉత్సవాలు

జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ప్రభుత్వ ఛీప్ విఫ్ దాస్యం



నవతెలంగాణ-మట్టెవాడ

ఏకశిలా నగరంగా పేరుగాంచిన ఓరుగల్లు నగరం ఇలవేల్పుగా కొలువైన ఓరుగల్లు భద్రకాళి అమ్మవారి దేవస్థానంలో పది రోజులపాటు అంగరంగ వైభవంగా కొనసాగే శ్రీ భద్రకాళి, భద్రేశ్వరుల కల్యాణోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం నిర్వహించిన పిదప ఉత్సవ అంగీకార ప్రార్ధనను నిర్వహించారు. అనంతరం ప్రారంభమైన ఉత్సవాలను ప్రభుత్వ చీఫ్ విప్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయభాస్కర్ జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఆయనతోపాటు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మేయర్ గుండు సుధారాణి, సిపి రంగనాథ్, రోడ్లు అభివృద్ధి శాఖ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, జల వరుణుల శాఖ చైర్మన్ శ్రీనివాస్‌లు జ్యోతి ప్రజ్వలనలో పాల్గొనగా వీరందరికీ ఈవో శేషుభారతి, ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికా రు. అనంతరం విశేషపూజలు చేసి మహామండపంలో మహా ఆశీర్వచనం చేసి అమ్మవారి ప్రసాదం శేష వస్త్రాలను ఆలయ పూజారులు అందించారు. కళ్యాణ ఉత్సవాలు వచ్చే మే 3 వరకు అంగరంగ వైభవంగా కొనసాగుతాయి. ఒక్కో రోజు ఒక్కొక్క విశేష పూజలతో పాటు యజ్ఞాలు నిర్వహిస్తారని ప్రారంభ రోజు శ్రీకాళహస్తి నుండి విచ్చేసిన కళాకారుల చేత 2 క్వింటాళ్ల పూలతో గజమాలను అమ్మవారికి అలంకరణ చేయడం జరిగిందని ఇది భక్తులను ఎంతగానో ఆ కొట్టుకుందని అక్షయ తతీయ పండుగ కూడా కలిసి రావడంతో ఆలయానికి భక్తులు పోటెత్తారని ఈవో శేషు భారతి తెలియజేశారు భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేసినట్లు ఆమె వెల్లడించారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు భక్తులు పాల్గొన్నారు.

ఔదార్యం చాటుకున్న బాల్యమిత్రులు



నవతెలంగాణ-ఆత్మకూర్

చిన్ననాటి బాల్యమిత్రుడు అకాల మరణం చెందడంతో ఆకుటుంబానికి తోటి మిత్ర బృందం ఆర్థిక సహాయాన్ని అందించి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు. శనివారం మండల కేంద్రానికి చెందిన పదవ తరగతి 1990-91 బ్యాచ్ బాల్య మిత్రుడు పర్శ కృష్ణమూర్తి అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని బాల్య మిత్రులు మునుకుంట్ల సతీష్, పాపని రవీందర్, పరికిరాల వాసు,మూల ప్రవీణ్,కాసర్ల రాజులు పరామర్శించి రూ.50వేలు అందచేశారు. మీకుటుంబ సభ్యులకు మేము అందుబాటులో ఉండి అన్ని విధాలుగా ఆదుకుంటామని మీకు ఏ అవసరం వచ్చినా మేమందరం వస్తామని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో రసమల్ల పరమేశ్వర్, మేడిశెట్టి వేణుగోపాల్, దూడం మల్లేష్, బూర సంతోష్, బట్టు రవి, కొంపెల్లి రామానుజం, శివప్రసాద్, అశోక్,బట్టు ఆగన్న తదితరులు ఉన్నారు.

సమస్యల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలి

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్రంలోని పద్మశాలి కులస్తుల సమస్యల సాధనకు అందరూ ఏకతాటిపై నిలిచి, ఐక్యంగా ఉద్యమించాలని రాష్ట్ర పద్మశాలి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, సమన్వయ కమిటీ చైర్మన్ రామ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని చేనేత సొసైటీలో పద్మశాలి గ్రామ కమిటీ ఎన్నికకు శుక్రవారం రాత్రి మండల అడహక్ కమిటీ కన్వీనర్ వావిలాల వేణుగోపాల్ ప్రసాద్ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. పద్మశాలి కులస్తుల పటిష్టత కోసం గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీలను వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చందా మల్లయ్య, వేముల బాలరాజు, గుడ్ల వీరభద్రయ్య, రాష్ట్ర కోకన్వీనర్ బూర మల్లేశం, వనం సుమన్, బాసాని చంద్రప్రకాష్, మండల అడహక్ కమిటీ కో కన్వీనర్ కందగట్ల ప్రకాష్, సభ్యులు సామల మధుసూదన్, బాసాని లక్ష్మీనారాయణ, పల్నాటి జలంధర్‌లు పాల్గొన్నారు.

వ్యవసాయ చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి కృష్ణమూర్తి



నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రభుత్వం రైతుల కోసం తీసుకువచ్చిన రైతు వ్యవసాయ చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ కష్ణమూర్తి అన్నారు. మండల కేంద్రం సంస్కృతి విహార్ రైతు వేదికలో అగ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ప్రారంభించి మాట్లాడారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రైతులకు వ్యవసాయ చట్టాలపై అవగాహన కల్పించడంతోపాటు వారికి న్యాయపరమైన సేవలను అందించడానికి అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. లీగల్ ఏయిడ్ క్లినిక్ ద్వారా రైతులు లబ్ది పొందాలని వారికి అవసరమైన న్యాయ సహాయ సలహాలను పొందాలని డిఎల్ఎస్ఏ కార్యదర్శి శ్రీనివాసులు తెలియజేశారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ దేవులపల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ లీగల్ కౌన్సిలర్ ద్వారా వాలంటీర్స్ ద్వారా ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని రైతులందరూ వినియోగించుకోవాలన్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ ఫర్ అగ్రికల్చర్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మొట్టమొదటిసారిగా హసన్ పర్తి కేంద్రాన్ని లీగల్ ఎయిడ్ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. దీనిని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి జెడ్పీటీసీ సునీతప్రసాద్, ఎంపీపీ సునీతరాజు, వైస్ ఎంపీపీ బండ రత్నాకర్ రెడ్డి, కార్పొరేటర్ గురుమూర్తి శివ కుమార్, రైతు వేదిక మండల కోఆర్డినేటర్ అంచూరి విజయ్, ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వీసం సురేందర్ రెడ్డి, చకిలం రాజేశ్వర్ రావు, జిల్లా రైతు బంధు సమితి సభ్యులు సంగాల విక్టర్ బాబు, మండల వ్యవసాయ అధికారి అడ్లూరి అనురాధ, వ్యవసాయ విస్తరణ ఆదికారులు కల్పన, క్రాంతి, భాస్కర్, అనూష, సంధ్య, ఆయా గ్రామాల రైతు లు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రైతులకు వ్యవసాయ చట్టాలపై అవగాహన కల్పించడంతోపాటు, వారికి న్యాయపరమైన సేవలను అందించడానికి, గాను అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ప్రారంభించినట్లు హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ కష్ణమూర్తి తెలియజేశారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, ఈ సదస్సును ఏర్పాటు చేశారు. రైతుల కోసం ఏర్పాటు చేసిన అగ్రి లీగల్ ఎయిడ్ ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా జడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్, రైతుబంధు మండల కన్వీనర్ పోరెడ్డి రవీందర్ రెడ్డి, ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగడ నాగేష్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, వ్యవసాయ శాఖ మండల అధికారి మండల రాజకుమార్, ఏ ఈ ఓ లు తిరుపతి, కళ్యాణి, తదితరులు ఉన్నారు.

మున్నూరుకాపు కార్పొరేషన్ సాధనేలక్ష్యం



నవతెలంగాణ-హనుమకొండ

జిల్లాలోని మున్నూరు కాపులంతా ఐకమత్యంతో పోరాడి మున్నూరు కాపు కార్పొరేషన్ సాధించుకోవడమే ప్రథమ లక్ష్యం అని జల వనరుల సంస్థ చైర్మన్ వి.ప్రకాష్, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ భాస్కర్‌లు అన్నారు. శనివారం వరంగల్ లోని భద్ర కాళి భద్రేశ్వర కళ్యాణానికి ముఖ్య అతిథులు హాజరై ప్రారంభించిన అనంతరం హన్మకొండ లోని అశోక కన్వెన్షన్ హాల్లో జరిగిన మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనానికి అతిథులుగా ఎంపీ రవిచంద్ర, చీఫ్ విప్ వినయ్ భాస్కర్, చైర్మన్ ప్రకాష్ హాజరయ్యారు ఈ కార్యక్రమానికి,సంఘం అధ్యక్షుడు దేవయ్య అధ్యక్షత వహించారు.

ఒకే కులం ఒకే సంఘం అనే భావనతో మనమందరం మరింత ఐకమత్యంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.చట్టసభలకు ప్రాతినిత్యం వహిస్తున్న, ఆయా కార్పోరేషన్స్ చైర్మన్లు అందరం ముఖ్యమంత్రి కేసీఆర్ వద్దకు వెళ్లి మున్నూరుకాపు ల కోసం ప్రత్యేక కార్పోరేషన్ తో పాటు కోకాపేటలో భవన నిర్మాణానికి మరిన్ని నిధులు సాధిస్తామన్నారు.మన కులానికి, సంఘానికి సంపూర్ణ సహకారం అందించేందుకు కేసీఆర్ ఎల్లప్పుడూ సానుకూలం గానే ఉంటారని రవిచంద్ర వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనమందరం ఐకమత్యంతో ముందుకు సాగుతూ ఆర్థికంగా,రాజకీయంగా మరింత బలపడాల్సిన అవసరం ఉందన్నారు. సంఘానికి హన్మకొండ కాపువాడలో ఉన్న స్థలంలో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి తన తల్లిదండ్రులు వెంకటనర్సమ్మ, నారాయణల పేరిట రూ.51లక్షలు అందజేస్తానని రవిచంద్ర హామీనిచ్చారు.

ఈ కార్యక్రమంలో వీ.ప్రకాష్ మాట్లాడుతూ, మున్నూరుకాపులు తాము వెనుకబడిన వారమనే భావన విడనాడాల్సిందిగా హితవు పలికారు.పరస్పర సహకారం, ఐకమత్యంతో ముందుకు సాగుతూ అన్ని రంగాలలో ఉన్నతంగా రాణించాల్సిన అవసరం ఉందని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య చెప్పారు.ఈ సమ్మేళనంలో మున్నూరు కాపు ప్రముఖులు కటకం పెంటయ్య, మున్నూరు కాపు సంగం రాష్ట్ర కార్యదర్శి పెరుకారి శ్రీధర్ రావు, కనుకుంట్ల రవికుమార్ వద్దిరాజు వెంకటేశ్వర్లు, రంజితా కష్ణమూర్తి, శోభారాణి,పుప్పాల ప్రభాకర్, కూసం శ్రీనివాసులు,,బండి కుమారస్వామి, పుప్పాల ప్రభాకర్ మాడిశెట్టి శివశంకర్ చెన్నం మధు కార్పొరేటర్ నాడెం శాంత కుమార్, పార్టీ శ్రీనివాస్ మాందాటి మనోజ్ పూజారి సత్యనారా వద్దిరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవిచంద్ర, వినయ్‌భాస్కర్, ప్రకాష్‌లను గజమాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

అనుకోని ఆకస్మిక కష్టం-పొలాల్లో నేలరాలిన వరి ధాన్యం





నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

శనివారం సాయంత్రం కురిసిన రాళ్లవానకు పలు గ్రామాల్లో వరి పంటకు తీవ్ర నష్టం జరిగింది. ఇళ్ల పైకప్పుల రేకులు ఎగిరిపడ్డాయి. జనగామ, రఘునాథ్‌పల్లి, కొమురవెల్లి, బచ్చన్నపేట మండలాల్లో రాళ్లవాన ప్రభావం ఎక్కువగా ఉంది. జనగామ మండలం ఓబుల్ కేశపూర్, పెదరాం చెర్ల, సిద్దంకి, పెదరాంచర్ల, బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట, పోచన్నపేట, కట్కూరు, పడమటి కేశపురం, లింగంపల్లి, కొన్నె రామచంద్రపురం తదితర ప్రాంతాల్లో రాళ్ల వాన బీభత్సం సృష్టించింది. బచ్చన్నపేట మండలం పడమటి కేశపురం గ్రామంలో ఇళ్ల పైకప్పులు ఎగిరి పడ్డాయి. ప్రభుత్వ అధికారులు వెంటనే ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికొచ్చే దశలో రాళ్లవాన రూపంలో ఊడ్చికేళ్లడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బాధితులను వెంటనే ఆదుకోవాలని పీసీసీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు బడికె ఇందిరా డిమాండ్ చేశారు.

ఈ విషయమై జిల్లా వ్యవసాయశాఖ అధికారి వినోద్‌కుమార్‌ను సంప్రదించగా జనగామ, బచ్చన్నపేట మండలాల్లోనే రాళ్లవాన ప్రభావం ఉన్నట్లుగా తెలిసిందని, క్షేత్రస్థాయిలో పర్యటించి రెండు రోజుల్లో నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి ఇస్తామన్నారు. పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ సంధ్యారాణి సంప్రదించగా కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడా కూడా పెద్దగా ధాన్యం తడిచిన దాఖలాలు లేవన్నారు. ముందస్తు చర్యలు తీసుకోవడం వలన ముప్పు తప్పిందని చెప్పారు. రాళ్ల వాన కురుసిన విషయం తెలియగానే స్థానిక శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి జనగామ, సిద్దిపేట జిల్లాలో కలెక్టర్లను అలర్టు చేసినట్లు ప్రకటించారు. బాధితులను కలిసి జరిగిన నష్టాన్ని అంచనా వేసి నివేదిక ప్రభుత్వానికి అందజేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు.

బయ్యారం : అకాల వర్షానికి ఏజెన్సీలోని మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారని, వర్షం వల్ల రోడ్లపై ఆరబోసిన మొక్కజొన్నలు తడిసి ముద్దయ్యాయని, తడిసిన మొక్కజొన్నలను శనివారం సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఏఐకేఎంఎస్ ప్రతినిధుల బందం పరిశీలించింది. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజన్ కార్యదర్శి మోకాళ్ల మురళీకృష్ణ మాట్లాడుతూ మొక్కజొన్నలు రోడ్ల పై పోసుకున్న రైతులు ఈ అకాల వర్షం వల్ల తీవ్రంగా దెబ్బతిన్నారని, తడిసిన మొక్కజొన్నలు రంగు మారటంతో వ్యాపారులు కొనుగోలు చేయరని, దీని ద్వారా ఏజెన్సీ ఆదివాసి రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల ఉపాధ్యక్షులు మేకపోతుల నాగేశ్వరరావు, బానోత్ భీమా, అల్లిగూడెం పంచాయతీ ఉప సర్పంచ్ మాళోత్ గంగులు, పివైఎస్ నాయకులు చింత ప్రసాద్ తదితరులున్నారు.

చిన్నగూడూరు : మిర్చి కళ్ళల్లో ఆరబోసి ఉండగా అకస్మాత్తుగా ఒక్కసారిగా వడగళ్ల గాలి మెరుపులతో వర్షం కురవడంతో రైతులు మిర్చి తడవకుండా పట్టాలు కప్పుతుండడంతోనే ఇదురుగాలులతో పట్టాలు లేచిపోవడంతో రైతులు చాలా ఇబ్బందులకు గురయ్యారు. కోతకొచ్చిన వరి మండల వ్యాప్తంగా నేలకు ఒరిగి పడిపోయింది. మామిడికాయలు మొత్తం రాలి నేలమట్టమయ్యాయి. కరెంటు స్తంభాలు, చెట్లు, రేకులు షెడ్లు నేలకు ఒరిగాయి. మామిడి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

గోవిందరావుపేట : మండల వ్యాప్తంగా శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో ఉరుములు మెరుపులు పిడుగులతో గాలివాన కురిసింది. మండలంలోని పసరలో కొబ్బరి చెట్టుపై పిడుగు పడి మంటలు మండుతున్న దృశ్యాన్ని స్థానికులు కనులారా వీక్షించి భయాందోళనకు గురయ్యారు. రాత్రి సమయం కావడం పిడుగు పడిన ప్రదేశంలో జనసంచారం లేకపోవడంతో ప్రాణాపాయం తప్పిందని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు. శనివారం ఒక్కసారిగా వర్షం కురవడంతో ఇటు జాతీయ రహదారుల పైన చెట్లు విరిగిపడడంతో పాటు కోతకు వచ్చిన వరి పూర్తిగా రాలిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.

ఎకరాకు రూ.30వేలు చెల్లించాలి : తెలంగాణ రైతుసంఘం

ఈదురు గాలులు వడగళ్ల వర్షానికి నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని ఎకరానికి ముప్పదివేల నష్టపరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు గొల్లపల్లి బాపురెడ్డి డిమాండ్ చేశారు.పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాలు వడగల్లు రైతులకు కడగల్లు మిగిల్చాయని ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి పంట పండించిన రైతుకు న్యాయం జరుగాలంటె వరి రైతులకు ఎకరానికి ముప్పది వేలు ,మామిడి రైతుకకు ఎకరానికి నలభై వేల పరిహారం అందించాలని తక్షణం వ్యవసాయ అదికారులు పంటల పరిశీలన జరిపి ఎన్యుమరేషన్ చేయించి పరిహారం అందించాలని ప్రభుత్వ అదికారులను కోరారు.

భట్టి పాదయాత్రను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ఈ నెల 24న జరుగబోయే సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పాదయాత్రను విజవంతం చేయాలని నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జీ నమిండ్ల శ్రీని వాస్ శనివారం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలో పర్వతగిరి మండల అధ్యక్షు లు జాటోత్ శ్రీనివాస్‌నాయక్, ఎంపీటీసీ బోట్ల మహేంద్ర, సోమారం ఎంపీటీసీ సరోజన లచ్చు నాయక్, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ నరకుడు రవీందర్, గోడుగు బిక్షపతి, ఎస్టీ సెల్ అధ్యక్షులు లచ్చు నాయక్, బీసీ సెల్ అధ్యక్షులు బందేల వెంకన్న, ఇస్లావత్ సావిత్రి, పూర్ణ చందర్, కుసం రాం చందర్, మండల యూత్ అధ్యక్షులు ఉడుతల కష్ణ, నరెడ్ల సంతోష్, సీనియర్ నాయకులు కత్తుల ఐలయ్య, బోట్ల వెంకన్న, బోట్ల కుమార్, యాగ్ల నాయక్ తదితరులు పాల్గొన్నారు.







సఖి సేవలను సద్వినియోగపర్చుకోవాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

సఖి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ చిదిరం వసంత నాగేశ్వర్ అన్నారు అన్నా రు. శనివారం వీరనారాయణపూర్ జీపీ కార్యాలయంలో సర్పంచ్ ఆధ్వర్యంలో లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి కేసు వర్కర్ హరితలు సఖి అవగాహన కార్యక్రమంలో వివరించారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళా అభివద్ధి శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఐదు రకాల సేవలను గురించి వివరించారు. చట్టాలపై ప్రతి ఒక్క మహిళలకు అవగాహన కలిగి ఉండాలన్నారు. సఖిసెంటర్ ముఖ్య ఉద్దేశాలు తెలుపుతూ గృహ హింస లైంగిక వేధింపులు, పనిచేసేచోట వేధింపులు ,అత్యాచారాల నుండి రక్షణ పొందడానికి సఖి సెంటర్‌లో సిబ్బంది 24 గంటలు పని చేస్తారని సమ స్య ఉన్నప్పుడు 181 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్‌చేయడం ద్వారా తక్షణ ం రక్షణ లభిస్తుందన్నారు.

గౌరవ వేతనం సాధనసభకు తరలిరండి

నవతెలంగాణ-నడికూడ

రేషన్ డీలర్ల నడికూడ మండల అధ్యక్షులు గడ్డం సర్వేశం ఆధ్వర్యంలో జరిగిన మండల రేషన్ డీలర్ల సమవేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు జాక్ వైస్ చేర్మెన్ బత్తుల రమేష్ బాబు హజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం దీర్ఘకాలికంగా రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిస్కారంలో దాటవేత దోరణి అవలంబిస్తూ, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న కమిషన్ ను కుడా ఇవ్వకుండా రేషన్ డీలర్లపై సవతితల్లి ప్రేమను చూపిస్తుండడాన్ని నిరశిస్తూ నామమాత్రపు కమిషన్ల స్థానంలో గౌరవ వేతనం ఇవ్వాలనీ డిమాండ్ చెస్తూ రాష్ట్ర రేషన్ డీలర్ల జేఏసీ జూన్ నుండి నిరవధిక సమ్మె కి పిలుపునిచ్చిన క్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా రేషన్ డీలర్ల ను సమాయత్తం చెయ్యడానికి ఈ నెల 25 న హన్మకొండలో గౌరవ వేతనం సాదన సభ నిర్వహిస్తున్నందున జిల్లా రేషన్ డీలర్లు కుటుంబ సభ్యులతో సహ హజరై సభను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ సభకి రాష్ట్ర జాక్ ప్రతినిదులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షల ఆధారంగా పంట సాగు చేయాలి



నవతెలంగాణ-శాయంపేట

రైతులు తమ పంట పొలాల్లోని మట్టిని సేకరించి భూసార పరీక్షలు జరిపించుకొని వచ్చిన ఫలితాల ఆధారంగా పంట సాగు చేస్తే అధిక లాభాలు గడించ వచ్చని మారిసంస్థ ఫీల్డ్‌ఫెసిలిటర్ కల్పన రైతులకు సూచించారు. మండలంలోని గట్లకానీపర్తి గ్రామంలో శనివారం మారి సంస్థ ఆధ్వర్యంలో భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూసార పరీక్షలకు ఏప్రిల్, మే నెలలు అనుకూలంగా ఉంటాయని అన్నారు. ఏడాదికి ఒక పంట పండించే పంట భూములలో మూడేళ్లకోసారి భూసార పరీక్షలు, ఏడాదికి రెండు పంటలు సాగుచేసే భూములలో రెండేళ్లకోసారి భూసార పరీక్షలు నిర్వ హించుకోవాలని అన్నారు. నేలలో సహజంగా లభించే పోషకాలు కొద్దిపాటి పరి మాణంలో పోషక విలువలు కాకుండా, నేలలోని చౌడు గుణాలు, సున్నం శాతాన్ని, నేల కాలుష్యాన్ని గుర్తించవచ్చని, భూమికి ఏ పంట అనుకూలంగా ఉంటుందో తెలుసుకోవచ్చని అన్నారు. మట్టి నమూనా సేకరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రకతి ప్రసాదించిన వనరులను ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కాపాడుకోవాలన్నారు.మండలంలోని సూరంపేట గ్రామంలో 53 వ ప్రపంచ ధరిత్రి దినోత్సవంను పురస్కరించుకొని శనివారం మారి సంస్థ ఆధ్వర్యంలో మొక్కల పెంపకంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జీవకోటికి నిలయమైన దరి త్రీని కాపాడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రైతులు అడప రవీందర్, సత్యం సాంబయ్య, గోపు శ్రీనివాసరెడ్డి, రూపురెడ్డి వెంకట రెడ్డి, పరిపాటి రంజిత్ రెడ్డి, భూషబోయిన నవీన్, భాను ప్రకాష్, సాంబయ్య రామస్వామి పాల్గొన్నారు.

మృతరాలి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట నియోజకవర్గం హసన్‌పర్తిలో కాంగ్రెస్ నాయకులు పోతరాజు రాజు తల్లి పోతరాజు కళ శనివారం అనారోగ్యం తో మతి చెందగా వర్ధన్నపేట నియోజక వర్గం కాంగ్రెస్ నాయకులు చుంచు రవీందర్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం తనవంతు గా రాజుకు ఆర్థిక సహాయం అందజేశారు. బాదిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు తోడుగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్తానిక కాంగ్రెస్ నాయకులు నన్నెంశెట్టి స్వామి, కనపర్తి కిరణ్,ఆరెల్లి వెంకటస్వామి,గొర్రె కిరణ్‌కుమార్, మేకల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

రజకుల హక్కుల కోసం పోరాటం చేస్తాం



నవతెలంగాణ-హన్మకొండ

రజకుల హక్కుల సాధన కోసం పోరాడాలని రజక వత్తిదారుల సంగము హన్మకొండ జిల్లా కార్యదర్శి కంచర్ల కుమరస్వామి అన్నారు. బుధవారం జిల్లా కార్యాలయంలో మూడవ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రజక వత్తిదారుల సంఘం ఏర్పడి 23 సంవత్సరాలు గడిచిందని ఎన్నో పోరాటాలు అనేక ఉద్యమాలు నిర్వహించి అనేక విజయాలు సాధించడం జరిగిందని, మూడవ రాష్ట్ర మహాసభ వీరనారి ఐలమ్మ ఉద్యమించిన గడ్డలో జరగడం ఈ మహాసభలకు స్ఫూర్తినిస్తుందని తెలిపారు. ఈ మహాసభల్లో పలు తీర్మానాలు చేయనున్నట్లు వాటి సాధన కోసం భవిష్యత్తులో ఉద్యమాలు జరిపి రజకుల హక్కుల కోసం పోరాడుతామని అన్నారు. మూడవ రాష్ట్ర మహాసభ ఏప్రిల్ 29, 30 తేదీలలో జనగామ వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో రజక వత్తిదారులు హాజరు కావాలనితెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ సౌత్ మండల్ ప్రధాన కార్యదర్శి పొట్లపల్లి రాజు, బండి రాజు, జాలియాపు నితీష్, రామ మమత, స్వరూప, సాంబ లక్ష్మి, నిర్మల, లక్ష్మి, చంద్ర, కళ పాల్గొన్నారు.

ఎంజీఎం సూపరింటెండెంట్‌ను కలిసిన బీసీ సంఘాలు

నవతెలంగాణ-మట్టెవాడ

ఎంజీఎం ఆసుపత్రి ఆఫీస్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన నరిమెటి ఉదయ్ కుమార్‌ను వరంగల్ జిల్లా బీసీ సంఘాలు,రాష్ట్ర గౌడ సంఘం ,వైద్య ఆరోగ్య సంఘాల సెంట్రల్ కోర్ కమిటీ, ఎస్సీ, ఎస్టీ వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల రాష్ట్ర కన్వీనర్ ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా బిసి సంఘం అధ్యక్షులు బుట్టి శామ్ యాదవ్ వైద్య ఆరోగ్య సంఘాల సెంట్రల్ కోర్ కమిటీ కన్వీనర్ బత్తిని సుదర్శన్ గౌడ్,యం అశోక్, ఎస్సి,ఎస్టీ వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల రాష్ట్ర కన్వీనర్ గుగులోత్ వీరేందర్ నాయక్,ఉద్యోగ సంఘాల నాయకుడు వేణుగోపాల్,గోపా నాయకులు మాదారం రాజు గౌడ్ పాల్గొన్నారు.

అకాల వర్షంతో అతలాకుతలం

కొనుగోలు కేంద్రాల్లో తడిసి ముద్దయిన ధాన్యం

నవతెలంగాణ-కమలాపూర్

మండల వ్యాప్తంగా భారీ వర్షం కురవడంతో చెట్లు నేలకొరిగాయి. శనివారం సాయంత్రం మండల వ్యాప్తంగా భారీ వర్షం కురవడంతో ఐకెపి సొసైటీలు కేంద్రాలలో వరి ధాన్యం తడిసి ముద్దయ్యాయి. రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన పంట కొనుగోలు కేంద్రాలలో సరైన వసతులు లేకపోవడంతో వరి ధాన్యం తడవడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. మండల వ్యాప్తంగా కురిసిన వర్షానికి కరెంటు తీగలపై చెట్లు నేలకొరిగాయి. మండల వ్యాప్తంగా విద్యుత్తు అంతరాయం ఏర్పడడంతో విద్యుత్ శాఖ అధికారులు తీగలపై ఉన్నటువంటి చెట్లను తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. భారీ వర్షం వల్ల మామిడి తోట లు , కోతకు వచ్చిన వరి పంట మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం అకాల వర్షం చేత నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

నేటి నుండి వెంకటేశ్వరస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండల కేంద్రంలో బాసాని కైలాసం కుటుంబ సభ్యులచే నిర్మించబడిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ పర్వత వర్ధిని సమేత శివమార్కండేయ, సుబ్రహ్మణ్యస్వామి, పంచముఖ ఆంజనేయ స్వామి, ఆదిత్యాది నవగ్రహ దేవాలయాల సముదాయం అతి సుందరంగా, అహ్లాదకర వాతావరణంలో నిర్మాణం జరుపబడింది. ఆలయం సమీపంలోనే దేవుని చెరువు ఉండడంతో శోభాయమానంగా దర్శనమిస్తుంది. 2013లో వరంగల్ పట్టణంలోని భద్రకాళి దేవస్థాన ప్రధాన అర్చకులు శేషు నేతత్వంలో ఆయన శిష్యబృందం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. అప్పటి నుండి శాస్త్రీ యంగా ప్రతిష్టా సంస్కారం త్రాహిణిక దీక్షతో మహా వైభవంగా జరుపబడి, ఆలయం నందు నిత్య పూజాదికాములు దినదిన ప్రవర్తమానంగా జరుపబడుచున్నవి. స్వామి వారాలు దర్శింప వచ్చిన భక్తుల పట్ల కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రముఖ క్షేత్రంలలో ఒకటిగా పరిగణింపబడుచున్నది. శాయంపేట గ్రామం నందు శివ కేశవుల ప్రతిష్ట జరిగిన ఏడాదిలోపే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేరుట కూడా తెలంగాణ రాష్ట్రం నందు హనుమకొండ జిల్లాలోని శాయంపేట గ్రామం యొక్క వైశిష్యమును చాటుతున్నది. ఆగమ శాస్త్ర పద్ధతి అనుసరించి కర్షనాది ప్రతిష్టాంతం ప్రతిస్తాది ఉత్సవంతం అను ప్రమాణం మేరకు ప్రతిష్ట జరిగి 10 సంవత్సరాలు కానున్న సందర్భంలో శ్రీ శోభాకత్ నామ సంవత్సర వైశాఖ శుద్ధ తదియను పురస్కరించుకొని ఈనెల 23 నుండి 26 షష్టి వరకు దశమ వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా జరిపిం చనున్నారు.

నేటి నుండి దశ మ వార్షిక బ్రహ్మోత్సవాలు

శాయంపేట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి, శివ మార్కండేయ ఆలయ సముదాయాలలో ఈనెల 23 ఆదివారం నుండి 26 బుధవారం వరకు దశమ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్య ప్రకాష్ తెలిపారు. ఈనెల 23న అంకురార్పణ, 24న గణపతి పూజ, పుణ్యాహవచన ము, రుత్విగ్వ రణం, అగ్ని స్థాపన, బేరితాడనం, ధ్వజారోహణం, మండల దేవ తాపూజానం, ఎదురుకోలు, 25న మూలవిరా ట్టులకు అభిషేకం, శివపార్వతుల కళ్యాణ మ హోత్సవం, శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం మహా అన్నదానం, 26న షష్టి సుదర్శన హోమం, చండీ హోమం, పూర్ణాహుతి, ధ్వజారోహణ కార్యక్రమాలతో ఉత్సవ పరిసమాప్తి జరుగుతుందని తెలిపారు.

ఈ వేడుకలకు మండల పరిధిలోని ప్రజలందరూ పాల్గొని బ్రహ్మోత్సవాలను దిగ్విజయం చేయగలరని ఆలయ కమిటీ చైర్మన్ సూర్య ప్రకాష్ కోరారు.

జీపీ కార్మికుడి కుటుంబానికి రూ.20 లక్షల బీమా ప్రకటించాలి

నవతెలంగాణ-నెక్కొండ

మల్టీపర్పస్ వర్కర్ భూక్యా వెంకటేష్ కుటుంబానికి ప్రభుత్వం రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో సీఐటీయూ ఆధ్వరంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని టేకులపల్లి మండలం ముత్యాలపాడు గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ భూక్య వెంకటేష్ రైతు వేదిక వద్ద స్తంభం ఎక్కి కరెంటు కలెక్షన్ ఇచ్చే క్రమంలో షాక్ గురై కిందపడి మృతిచెందడంతో కుటుంబం వీధినపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎంపీడీవో, సర్పంచ్, లైన్మెన్ ల తీవ్ర ఒత్తిడి వల్ల చనిపోయిన భూక్య వెంకటేష్ కుటుంబాన్ని ప్రభుత్వం రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని సొంత ఇల్లు, జాగా, రెండెకరాల సాగు భూమి ఇవ్వాలని



కుటుంబంలోని ఒక్కరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి యూనియన్ ఆధ్వర్యంలో ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈదునూరి సాయిలు, మేర్గు మదార్ సూరమ్మ సింగం హైమ సింగం ఉపేంద్ర లచ్చమ్మ నాగమ్మ కొమరయ్య సింగారపు యాకయ్య బసికె శ్రీను కర్నాకర్ స్వామి సబిత రాంనర్సమ్మ జంపయ్య రాజు క్రిష్ణ పాల్గొన్నారు.

పర్వతగిరి : తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు



)అనుబంధం రాష్ట్ర కమిటీ పిలుపు భాగంగా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా కార్యదర్శి అబ్బదాసి అశోక్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నకర కంటి రామచందర్, మండల నాయకులు, మహేందర్, మంజుల ,వెంకన్న, కొమరమ్మ,వెంకట సాయిలు, ఎల్లయ్య, సుగుణమ్మ దొమ్మటి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు నమిండ్ల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని రావూరు గ్రామంలో బండి ఎల్లగౌడ్ తాటిచెట్టు మీడినుండి కిందపడి మతి చెందగా శనివారం వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ నమిండ్ల శ్రీనివాస్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.అలాగే మండల కేంద్రంలోని సందెల కౌసల్య మృతి చెందిన విషయం తెలుసుకుని వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, పర్వతగిరి ఎంపీటీసీ బోట్ల మహేంద్ర, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ నరకుడు రవీందర్, గోడుగు బిక్షపతి, ఎస్టీ సెల్, బీసీ సెల్ అధ్యక్షులు బందేల వెంకన్న, ఇస్లావత్ సావిత్రి, పూర్ణ చందర్, కూసం రాం చందర్, మండల యూత్ అధ్యక్షులు ఉడుతల కష్ణ, నరెడ్ల సంతోష్, సీనియర్ నాయకులు కత్తుల ఐలయ్య, బోట్ల వెంకన్న, బోట్ల కుమార్, వాగ్యానాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు అబర్ల రవి, చీకటి రవి, బండి రమేష్, చీకటి రమేష్ పాల్గొన్నారు.

పోయిన సెల్ ఫోన్ అప్పగించిన ఎస్ఐ

నవతెలంగాణ-ఎల్కతుర్తి

జీలుగుల గ్రామంలో ఆరు నెలల క్రితం కస్తూరి తిరుపతి అనే రైతు తన ట్రాక్టర్ నడపుకుంటూ వెళ్తుండగా, తన యొక్క ఫోన్ పోగొట్టుకోగా, అతని దరఖాస్తుపై ఎల్కతుర్తి పోలీస్ సీఈఐఆర్ టెక్నాలజీ ఉపయోగించి, తిరుపతి వన్ ఫ్లస్ మొబైల్ జున్ను అశోక్ హుజురాబాద్ అనే వ్యక్తి వద్ద ఉన్నదని గుర్తించి తిరుపతికి మొబైల్ తిరిగి అతనికి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ రవికుమార్, సిబ్బంది రంజిత్ ఉన్నారు.

భట్టి పాదయాత్ర ను విజయవంతం చేయండి

హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా సిఎల్పీ నేత భట్టి విక్రమార్క నిర్వహిస్తున్న పీపుల్స్ మార్చ్ పాద యాత్రను విజయ వంతం చేయాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నెల 24, సోమవారం రోజున హుస్నాబాద్ నియోజక వర్గం ఎల్క తుర్తి మండలం లోని గుంటూరు పల్లి వద్ద ఉదయం 9 గంటలకు ప్రారంభమై ఆరేపల్లి క్రాస్ మీదుగాలి బావు పేట వరకు భట్టి పాదయాత్ర సాగుతుందని ప్రవీణ్ రెడ్డి తెలిపారు. ఆ తర్వాత వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఎల్లాపూర్ మీదుగా హసన్ పర్తి మండల కేంద్రానికి భట్టి పాదయాత్ర చేరుకుంటుందని ప్రవీణ్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని హాథ్ సే హాథ్ జోడో యాత్రను విజయ వంతం చేయాలని ప్రవీణ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు సుఖినే సంతా జీ, బాబుపేట ఎంపీటీసీ ఇంద్రసేనారెడ్డి, మాజీ పిసిసి సభ్యుడు చిట్టెంపల ఐలయ్య కేతిరి లక్ష్మారెడ్డిలు ఉన్నారు.

బషీర్‌కు జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడి సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి

రంజాన్ పర్వదిన సందర్భంగా ఈద్గా లో రంజాన్ ప్రార్థనల అనంతరం పర్వతగిరి లో శనివారం మసీద్ కాంప్లెక్స్ నిర్మాణ, ఏ సి దాత బషీర్ ను మసీద్ కమిటీ సభ్యుల సమక్షంలో జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్ సన్మానించారు. ఈ కార్యక్రమం లో కమిటీ యాకూబ్, మాశోభ్, మంజూర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పవిత్ర రంజాన్ పర్వదిన వేడుకలు







నవతెలంగాణ-నర్సంపేట

రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని ఈద్గా మైదానంలో ఈద్ ఉల్ ప్రార్థన లో ముస్లింలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జామా మసీదు గురువు మహ్మద్ అల్లా ప్రవక్త పేర్కొన్న ఖురాన్ లోని ప్రవచనాలను బోధించారు. మతసామరస్యానికి రంజాన్ వేడుకలు ప్రతిబింబిస్తాయని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ముస్లింల మనోభావాలను గౌరవిస్తూ అధికారికంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ముస్లింల సంక్షేమానికి పాటుపడుతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్లా మనోహర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి, గుంటి కిషన్, కౌన్సిలర్ ఎండీ.పాషా, కోఆప్షన్ సభ్యులు యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : 6వ డివిజన్‌లో ఈద్గా లో పవిత్ర రంజాన్ పండుగ వేడుకలలో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ చెన్నం మధు ప్రార్థనలు అనంతరం ఈద్గా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ఎమ్మెల్యే నిధుల నుంచి నమాజ్ చేయడానికి నడక దారికి రూ.45 లక్షలతో సీసీ రోడ్డుని నిర్మించినందుకు ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్పొరేటర్‌కు ఈద్గా కమిటీ సభ్యులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులు అందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈద్గా కమిటీ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండల కేంద్రంలోని ఈద్గాలో రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ నానే బోయిన రాజారం ముస్లిం సోదరులకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లింల పెద్దలు, ఇతర గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ముస్లింలు సంతోషంగా ఉండాలని టిఆర్ఎస్ ప్రభుత్వం ముస్లింల పట్ల ప్రత్యేక ప్రేమ కనబరుస్తుందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. రంజాన్ పండగ సందర్భంగా శనివారం ఎల్బీనగర్‌లోని ఈద్గాలో ఎమ్మెల్యే నరేందర్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లా ఆశీర్వాదంతో రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తూర్పు నియోజకవర్గంలో మజీద్, షాదీఖానాల అభివద్ధి కోసం నిధులు కేటాయించామ న్నారు. ముస్లింల అభ్యున్నతికి, ఎదుగుదలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మైనారిటీ మత పెద్దలు పాల్గొన్నారు.

మట్టెవాడ : పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా శనివారం ముస్లిం సోదరులు వరంగల్ తూర్పులోని పలు ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నూతన వస్త్రాలు ధరించి, ఒకరికి ఒకరు పలకరించుకుంటూ ఈద్ ముబారక్ తెలియజేసుకున్నారు. పవిత్రరంజాన్ పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదరులను వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ఆప్యాయంగా పలకరించి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మొదటగా కిల వరంగల్ మండలం పోర్టురోడ్డులోని ఈద్గాలో ఆ ఈద్గా అధ్యక్షుడు, తవక్కల్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ ఎంఏ.జబ్బర్, ఈద్గా నాయకులు చాంద్ పాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశా రు. అనంతరం మట్టెవాడలోని ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రంజాన్ వేడుకల్లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి, ఎంపీ పసునూరి దయాకర్, ఈద్గా బాధ్యతలు మసూద్, మత పెద్దలు స్థానిక కార్పొరేటర్లు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

పవిత్ర రంజా పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ లు ముస్లిం కుటుంబాలకు కేసీఆర్ రంజాన్ కిట్లును అందజేసి ముస్లింలకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తమ సొంత ఖర్చులతో 80 మంది ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగకు కావలసిన నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు టీ.రమేష్‌బాబు, కొలిపాక శ్రీనాథ్, బోయిన రవి, బాగాల్, కళ్యాణ్ కుక్క, డప్పుదయాసాగర్, ముస్లిం సోదరులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులను బిజెపి నాయకులు వరంగల్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు కలుసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ముస్లిం మత పెద్దలు, ముస్లిం నాయకులతో కలిసి ప్రార్థనలు చేశారు. ఉరుసు దర్గా పోర్ట్ రోడ్ లోని ఈద్గా జెమినీ టాకీస్ ఎదురుగా ఉన్న ఈద్గాలలో ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ ఈద్ లో పాల్గొన్నారు.

పరకాల : పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలకు పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పరకాల పట్టణంలోని ఈద్గాలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు. రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాసదీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని ఆ భగవంతుణ్ణి వేడుకున్నట్లు ఆయన తెలిపారు. రంజాన్ పర్వదినాన్ని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని, అన్నిమతాలకు సమాన గౌరవం ఇస్తూ మత సామరస్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నదని ఆయన అన్నారు. ముస్లింలకు షాదీ ఖానాకు 50 లక్షల నిధులు మంజూరయాయని వారు భవనాన్ని త్వరగా నిర్మించుకోవాలని కోరారు. ముస్లిం మతపెద్దలు ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్,బిఆర్ఎస్ నాయకులను, కౌన్సిలర్లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకష్ణ, వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి కౌన్సిలర్లు మడికొండ సంపత్, ఏకు రాజు, మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్,పసుల లావణ్య రమేష్,నల్లెల జ్యోతి అనిల్, గొర్రె స్రవంతి రాజు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్.మడికొండ శ్రీను,ఉపాధ్యక్షుడు దుంపెటి నాగరాజు, ముస్లింసోదరులు, పట్టణ ప్రజా ప్రతినిధులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : కులమతాలకు అతీతంగా రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని హిందువులు ముస్లింలు కలిసి వేడుకలు జరుపుకోవడం అభినందనియమని పరకాల ఎసిపి జూపల్లి శివరామయ్య అన్నారు. శనివారం ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ గ్రామంలోని మసీదులో ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ వేడుకల్లో పరకాల ఎసిపి జూపల్లి శివరామయ్య,సీఐ బండారి కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మొహమ్మద్ బాబు మియా (చిరంజీవి)ముస్లిం సోదరులు పాల్గొన్నారు.గూడెప్పాడ్ మసీదులో ఆత్మకూరు సిఐ బండారి కుమార్ మహిళలకు చీరలను పంపిణీ చేసారు. ఆత్మకూరులో ముస్లిం సోదరులతో రాష్ట్ర సర్పంచ్ ఫోరం నాయకులు పర్వతగిరి రాజు ముస్లిం సోదరులకు స్వీట్లు తినిపించి రంజాన్ శుభాకంక్షాలు తెలిపారు. కాంగ్రెస్ యూత్ జిల్లా నాయకులు తనుగుల సందీప్,పాక్స్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ లు ముస్లిం సోదరులతో కలిసి విందు ఆరగించారు. కాంగ్రెస్ జిల్లా యూత్ నాయకులు గుండెబోయిన శ్యామ్,బయ్య తిరుపతి,చిమ్మని దేవరాజ్,కాడబోయిన రమేష్,అలువాల రవి,తదితరులు పాల్గొన్నారు.హౌస్ బూజుర్గ్ గ్రామంలో మసీదులో ముస్లిం సోదరులు కలిసి ప్రార్థనలు చేసారు. మత గురువు కరీం,స్థానిక సర్పంచ్ రబియా హుస్సేన్ , సయ్యద్ వాలి తో కలిసి అందరికి సేమియా పంపిణీ చేసి విందు ఆరగించారు.ఈ కార్యక్రమంలో షేక్ యాకుబ్, ఇఫ్తాకర్, అక్బర్, నెమత్, కరీం, మొదీన్ తదితరులు పాల్గొన్నారు.

గుడెప్పాడు ముస్లిం సోదరులతో నాగర్ల వెంకటేశ్వర్లు కలిసి ప్రార్థనలు చేసి రంజాన్ శుభాకాంక్షలు అందరికి తెలిపారు.బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మొహమ్మద్ బాబు మియా నాగుర్ల వెంకటేశ్వర్లను శాలువాతో ఘనంగా సన్మానించారు. మైనార్టీ సెల్ నాయకులు మొహమ్మద్ సమీర్ పాషా, శామీమ్, సమీర్, పోరెడ్డి లక్ష్మారెడ్డి, ఛత్రపతి తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : మండల కేంద్రంలోని బీసీ కాలనీ సమీపంలో ఈద్గా మైదానంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం మత గురువు









అబ్దుల్లా నేతత్వంలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు ఆలైమలై చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు అంకుషావలి, రాజ్ మహమ్మద్, జానీషైదా, సర్వర్, రఫీ, సర్దార్, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ కన్వీనర్‌కు సన్మానం



నవతెలంగాణ-ములుగు

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో బిసి జాతీయ సంక్షేమ సంఘం జిల్లా యూత్ కన్వీనర్‌గా తోటకూరి శ్రీకాంత్ నూతనంగా ఎన్నికైన సందర్భంగా శనివారం ఆయనను సంఘం నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ జాతీయ బిసి సంక్షేమ సంఘం బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని, నియామకానికి సహకరించిన ములుగు జిల్లా కన్వీనర్ బట్ట మురళీకృష్ణ, జాతీయ బీసీ సంఘం జిల్లా నాయకులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముంజల బిక్షపతి, రాజు, దేవేందర్, కౌశిక్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే రాజయ్య



నవతెలంగాణ లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్లలో జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు, లింగాలఘణపురం ఎంపీపీ చిట్లజ యశ్రీ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఎమ్మెల్యే రాజయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, మండల అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్, మండల సమన్వయకర్త బొల్లంపల్లి నాగేందర్, దిశ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మీ, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు దూసరి గణపతి, నెల్లుట్ల గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జున్నుతుల సుధీర్‌రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



పెంకు ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం

సుమారుగా 80 లక్షల ఆస్తి నష్టం

నవతెలంగాణ-బయ్యారం

పెంకు ఫ్యాక్టరీలో ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్‌తో నిప్పంటుకొని పెంకు ఫ్యాక్టరీ పూర్తిగా దగ్ధమైన సంఘటన శనివారం మండల పరిధిలోని నామలపాడు గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నామాలపాడు గ్రామంలో మహబూబాబాద్-ఇల్లందు ప్రధాన రహదారి వెంబడి ఉన్న షెడ్ వేల్ పెంకు ఫ్యాక్టరీలో వెల్డింగ్ పనులు నడుస్తున్న క్రమంలో షార్ట్ సర్క్యూట్ అయ్యి ఒక్కసారిగా నిప్పు అంటుకుని మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా చెలరేగిన మంటలను చూసి ఫ్యాక్టరీలోని కార్మికులు పరుగులు తీశారు. కొంత సమయం వరకు మంటలు ఉగ్రరూపంతో చెలరేగడంతో ఆ గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళనకు గురి అయ్యారు. మండుతున్న ఎండలకు చెలరేగుతున్న మంటలతో ఎలాంటి పెను ప్రమాదం సంభవిస్తుందోనని తీవ్ర ఆందోళనకు గురి అయ్యారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి అగ్నిమాపక సిబ్బంది చేరుకొని మంటలను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పిందని గ్రామ ప్రజలు, కార్మికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంలో పెంకు ఫ్యాక్టరీ పూర్తిగా దగ్ధమై సుమారు 80 లక్షల ఆస్తి నష్టం జరిగి ఉంటుందని తెలిపారు. సంఘటన స్థలాన్ని స్థానిక ఎస్ఐ రమాదేవి సందర్శించి ప్రమాదం జరిగిన తీరును గురించి విచారణ చేయడం జరిగింది.

గ్రామీణ పల్లె ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-లింగాలఘనపురం

గ్రామీణ పల్లె ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కెసిఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర యువనేత జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని జీడికల్, గుమ్మడవెల్లి, బండ్లగూడెం, కొత్తపల్లి గ్రామాల్లో పార్టీఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించి హ్యాట్రిక్ కోడుతుందని ధీమా వ్యక్తంచేశారు. ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలలోకి తీసుకొని పోవాలని కోరారు. అన్నదాతలకు అండదండంగా ఉండడానికై కొత్తపల్లి గ్రామం నుండి గుమ్మడివెల్లికి వెళ్లే దారిలో చెరువు మత్తడి పోసినప్పుడల్లా రైతుల రాకపోకలకు ఇబ్బందులు ఎదురౌతున్న కారణంగా తక్షణ మరమ్మత్తు కొరకు బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులుప్రజా సేవకులు గుడి వంశీధర్ రెడ్డి, కొత్తపల్లి గ్రామ సీనియర్ నాయకులు దాసరి నరసింహ రైతుల అభ్యర్థన మేరకు అతి త్వరలో మరమ్మత్తు చేపిస్తానని హామీ ఇచ్చినందున వారికిరైతన్నల తరుపున ధన్యవాదములు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నాగేందర్, భాగ్యలక్ష్మి, విష్ణు, శ్రీవారి, ఆంజనేయులు, మధు,సంపత్, కుమార్, రాజు పాల్గొన్నారు.

నిరుద్యోగ నిరసన దీక్షకు వేలాదిగా తరలిరండి



నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 24 వ తేదీన ఖమ్మం జిల్లా కేంద్రంలో జరగనున్న నిరుద్యోగ నిరసన దీక్షకు యువత నిరుద్యోగులు వేలాది మంది తరలిరావాలని బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డిలు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సంవత్సరానికి లక్ష ఉద్యోగాలు ఇస్తామంటూ ప్రగల్భాలు పలికిన బిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం నిరుద్యోగ భతి కూడా ఇవ్వలేదని, యువకుల ప్రాణ త్యాగాలతో వచ్చిన తెలంగాణ నేడు పేపర్ లీకేజీ లతో ఆత్మహత్యలు చేసుకొంటున్నారని ఇంటికో ఉద్యోగం అని కెసిఆర్ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ యువత ఆశలతో ఓట్ల చెలగాటం ఆడారు మతం -మద్యం మత్తులతో ముంచి పబ్బం గడుపుతున్నారని అన్నారు. యువతని చైతన్య పరచియుద్దానికి సిద్ధం చేసేందుకు కాంగ్రెస్ నిరుద్యోగ నిరసన ర్యాలీ తెలంగాణ రాష్ట్ర యువత నిరుద్యోగుల పక్షాన నిలబడి వారికి అండగా కాంగ్రెస్ పార్టీ దశల వారి ఆందోళనలో భాగంగా పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అతిరథ మహారథులు పాల్గొననున్నా ఈ నిరసన దీక్షకు యువత వేలాదిగా వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్లమూడి సురేష్, కొత్తపేట గ్రామ శాఖ అధ్యక్షులు కారుబోతుల రామూర్తి, కిసాన్ మండల అధ్యక్షులు లింగయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు కోడి శ్రీనివాస్, నాయకులు బండి యాదగిరి గౌడ్, కొండయ్య, గుగులోత్ రామకోటి, గౌరీశెట్టి వెంకన్న, తిరుమల సుధాకర్ రెడ్డి, ఆకునూరి సూర్యనారాయణ, రామగిరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-కొత్తగూడ

మీకు కష్టం వచ్చినా కన్నీరు వచ్చినా అండగా నేనుంటానని ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క ప్రజలకు భరోసా కల్పించారు. మండలంలోని ఓటాయి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పెండ్యాల సారంగపాణి ఆధ్వర్యంలో 9వ వార్డు మెంబర్ మందపల్లి రాజు, 4వ వార్డు మెంబర్ మినుముల శంకర్, సైదులు, సోమిరెడ్డి లతో పాటు సుమారు 100 మంది ఎమ్మెల్యే సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ ఈ జీవితం మీ ద్వారా వచ్చిందని ఎన్ని కష్టాలు ఎదురైనా సీతక్క మీ అందరి కోసం పనిచేస్తుందన్నారు. అధికార పార్టీ నాయకులు ఎన్ని మాయమాటలు చెప్పిన నమ్మద్దని చెప్పారు. నీళ్ల నిధులు నియామకాలు అని చెప్పి రైతులను ప్రజలను నిరుద్యోగులను నిండా ముంచారని ఆరోపించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఆనాడు సోనియమ్మ నాయకత్వంలో ప్రతి ప్రతి పేదోనికి ఇందిరమ్మ ఇల్లు ద్వారా సొంతింటి కల నెరవేరిందని అదే నేడు డబుల్ బెడ్ రూమ్ అంటూ ఊదరగొట్టిన కేసీఆర్ ప్రభుత్వం ఇంత వరకు ఏ ఒక్కరికి ఇచ్చిన పాపాన పోలేదన్నారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే పేద ప్రజలకు నిరుద్యోగులకు విద్యార్థులకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్‌కు అండగా నిలబడి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా నారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర బోయిన మొగిలి, ఎంపీపీ బానోతు విజయరూప్ సింగ్, జెడ్పిటిసి పులుసం పుష్పలత,గంగారం జడ్పిటిసి ఈసం రమ, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి సయ్యద్, కిసాన్ మజ్దూర్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఉళ్లేంగుల రమేష్, కిసాన్ మజ్దూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముసుకు వెంకన్న, సర్పంచులు మల్లెల రణధీర్, ఇరుప రాజేశ్వరరావు, ధనసరి జయమ్మ, ఉపసర్పంచ్ లు రాజ్ కుమార్, కేదాస్ ప్రసాద్, మండల పార్టీ నాయకులు, రాజం సారంగం, వెలుదండి వేణు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ఐకేపీ వీవోఏల సమస్యలు పరిష్కరించాలి






సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఐకెపి వివోఏలకు కనీస వేతనం 26వేల రూపాయల ఇవ్వాలి అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని ఆరు రోజుల నుండి నుండి నిరవధిక సమ్మె నీలం కృష్ణవేణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమ్మెను ఉద్దేశించి సాదుల శ్రీనివాసు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనం ఇచ్చి వెట్టి చాకిరి చేయించుకోవడం జరుగుతుంది కాబట్టి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం 26వేల రూపా యలు ఇవ్వాలని, ఐకెపి వివోఏలను సెర్ప్ ఉద్యోగస్తులగా గుర్తించాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించాలని 10 లక్షల సాధారణ భీమా ఆరోగ్య బీమా కల్పించాలని సెర్ప్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ సంఘం గ్రేడింగ్ తో సంబంధం లేకుండా ప్రతి నెల వేతనాలు వివోఎలా వ్యక్తిగత ఖాతాలో చెల్లించాలని డిమాండ్ చేశారు. వివోఏలతో ఆన్లైన్ పనులు చేయించకూడదని వివోఏలపైన మహిళా సంఘాల ఒత్తిడి ఎక్కువగా ఉన్నందున ఎస్‌హెచ్‌జిలకు వి ఎల్ఆర్ అభయ హస్తం డబ్బులు చెల్లించాలి అని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యలన్నీ తక్షణమే పరిష్కరించాలని లేనియెడల రేపు రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహకార కార్యదర్శి కుమ్మరికుంట నాగన్న, రమేష్, లలిత, రాజు, కవిత, శశికళ, ఉమ, తులసి, శిరీష, అక్బర్, వీరన్న, గోవర్ధన్. అనిత, విజయ పాల్గొన్నారు.

నెల్లికుదురు : ఐకెపి వివోఎల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు, సిఐటియు మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు ప్రభుత్వ డిమాండ్ చేశారు. వివోఎల సమ్మె శనివారం ఆరవ రోజు చేరుకున్న సందర్భంగా సిపిఎం మండల కమిటీ సంఘీభావం తెలిపి మాట్లాడుతూ వివోఏలు సమ్మె నిర్వహిస్తున్న తరుణంలో ముందుగా ప్రభుత్వానికి అధికారులకు టోకెన్ నోటీసులు ఇచ్చామని గుర్తు చేశారు. అయినప్పటికీ వీరిని చిన్న చూపు చూడడం అన్యాయం అని అన్నారు. వీరి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించినందుకు ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలోబొల్లం ఎల్లయ్య, జెల్లా విరెంకులు బిక్షపతి, వివోల మండల అధ్యక్షుడు గుగులోతు హనుమంతు, స్వప్న, అశోక్, రమేష్, ఇందిరా, మంజుల, శ్వేతా,రాము, యాకయ్య, బాలాజీ, లింగ్యా, రాజేందర్, సరిత,విజయలక్ష్మి శ్రీనివాస్ ఉష ఉపేందర్ పాల్గొన్నారు.

కొత్తగూడ : వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని వివోఏ ల సంఘం అధ్యక్షులు సమ్ములాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ వివోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారానికి 6వరోజుకు చేరుకుంది. ఈ సమ్మె లో విఓఏలు దేవ్ సింగ్, బోడ ఈర్యవాసం సురేష్, ప్రమీల, గణపతి తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : మండల కేంద్రంలో ఐకెపి, విఓఏల ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మెకు సంఘీభావం, మద్దతు ప్రకటిస్తూ వారికి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు వడ్లమూడి సురేష్ ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య, టౌన్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్‌రెడ్డి, కిసాన్ మండల అధ్యక్షులు లింగయ్య, నాయకులు కారుబోతుల రామూర్తి, కోడి శ్రీనివాస్, యాదగిరి గౌడ్, మాజీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గుగులోత్ రామకోటి, గౌరీశెట్టి వెంకన్న, తిరుమల సుధాకర్‌రెడ్డి, రామగిరి వెంకటేశ్వర్లు, ఆకునూరి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

టిఎస్ టిటిఎఫ్ సంఘీభావం...

వికెపి విఓఏల ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మెకు టిఎస్ టిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రంగన్న సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్ నాయక్, రాందాస్ నాయక్, బిచ్చు నాయక్, విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

సంఘీభావం తెలిపిన చీమల వెంకటేశ్వర్లు

మండలం ఐకెపి విఓఏల నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ నాయకులు చీమల వెంకటేశ్వర్లు సంఘీభావం తెలిపారు. శనివారం మండల కేంద్రంలో విఓఏల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత 6రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెకుసంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రచార కార్యదర్శి బానోత్ మోహన్ జీ, ఇల్లందు మండల అధ్య క్షులు పులి సైదులు, జగన్నావు పేట సర్పంచ్ కారం భాస్కర్, మండల పార్టీ యూత్ అధ్యక్షులు చాట్ల సంపత్, నాయకులు మోహన్ రావు, వల్లాల వెంకన్న, మందనపు వెంకన్న, మధుకర్ రాజు, గంగావత్ రవి నాయక్, కే.వెంకటేష్, బానోత్ బాస్, అలెం రవి తదితరులు పాల్గొన్నారు.

వివోఏల సమస్యలు పరిష్కరించే ఇంతవరకు

గార్ల : గత ఐదు రోజులుగా తమ సమస్యల పరిష్కారానికి నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి దున్నపోతు మీద వర్షం పడ్డ చందంగా ఉందని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ ధ్వజమెత్తారు. తెలంగాణ ఐకెపి ఉద్యోగుల సంఘం(సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు చేపడుతున్న నిరవాధిక సమ్మె శనివారం ఆరవ రోజుకు చేరుకున్న సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో చేపడుతున్న దీక్షను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పభుత్వం స్పందించని యెడల సమ్మెను ఎన్ని రోజులైన కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల శోభ, జిల్లా కార్యదర్శి చింత మౌనిక, నాయకులు ఉమా,వినోద, కల్పన,లక్ష్మీ, జ్యోతి పాల్గొన్నారు.

ఉద్యమ చరిత్రలో ఎంఎల్ పార్టీ ఆవిర్భావం కీలకమైనది

జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య



నవతెలంగాణ-బయ్యారం

22 ఏప్రిల్ 1969 భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో కీలకమైన రోజని, వర్గ పోరాటాలను గాలికి వదిలి, కమ్యూనిస్టు పార్టీని పాలక వర్గాల తోక పార్టీగా మార్చిన రివిజనిస్టులతో తెగదెంపులు చేసుకొని విప్లవ పార్టీని ఏర్పాటు చేసిన ఈ రోజుకు చరిత్రలో అత్యంత ప్రాధాన్యత ఉందని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ ఆవిర్భావ దినం సందర్భంగా బయ్యారం పార్టీ కార్యాలయం పై జెండా ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, నిరంకుశ నైజాం ఫ్యూడల్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన కమ్యూనిస్టు పార్టీని పాలకవర్గ పార్టీగా మార్చారని, దానికి వ్యతిరేకంగా విప్లవ శక్తులు పోరాడారని, భూస్వామ్య వ్యతిరేక పోరాటం రివిజనిస్టు ముసుగును తొలగించిందని ఆయన అన్నారు. నక్సల్బరీ పోరాట స్ఫూర్తితో 1969లో దేశవ్యాప్తంగా ఉన్న విప్లవ శక్తులు ఐక్యమై భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు లెనినిస్టు)ఏర్పాటు చేసుకొన్నారన్నారు. సిపిఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో మహత్తర శ్రీకాకుళ సాయిద రైతాంగ పోరాటం, గోదావరి లోయ ప్రతిఘటనా పోరాటాలతో పాటు దేశ వ్యాప్తంగా భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు కొనసాగి చరిత్ర సష్టించాయని ఆయన అన్నారు. అసమాన త్యాగాలతో వేలాది మంది రక్త తర్పణలతో చరిత్ర సష్టించిన విప్లవకారులు ఐక్యమై ఈ దేశ విముక్తి పోరాటంలో కలిసి సాగాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న నియంతృత్వ ఫాసిస్టు పోకడలకు వ్యతిరేకంగా ప్రజాస్వామిక శక్తులతో కలిసి బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఊకె పద్మ, పార్టీ సబ్ డివిజన్ నాయకులు తుడుం వీరభద్రం, పార్టీ గ్రామ నాయకులు ఎనుగుల మురళి, మహేశ్, కొదుమూరి వీరభద్రం, కోనూరి యుగంధర్, జెరిపోతుల బుచ్చయ్య బీరెడ్డి సంగయ్య, శేషు, కొదుమూరి నాగేశ్వరరావు, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆవిర్భావ వేడుకలు...

ఏప్రిల్ 22 సిపిఐ ఎంఎల్ ఆవిర్భావం, లెనిన్ జయంతి సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని వినోబాబు నగరంలో పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది.పార్టీ గ్రామ కార్యదర్శి కొమ్మన బోయిన సదానందం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ జెండాను మండల నాయకులు దుస్సా వీరభద్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సబ్ డివిజన్ నాయకులు మేకల ఉప్పలయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ, ప్రజాసంఘాల గ్రామ, మండల నాయకులు దుగ్గి సంజీవ, బోడ పర్థియా, గుగులొతు మహేశ్, బోడ సుమన్, పూసపాటి పుల్లయ్య, యాదనాల అశోకు, తాడబోయిన బాలమల్లు, బానొత్ నరేశ్.తుమ్మలపల్లి శ్రీను పాల్గొన్నారు.

సిపిఐ ఎంఎల్ 54 వసంతాల ఆవిర్భావ వేడుకలు...

సిపిఐ ఎంఎల్ ప్రజాపందా బయ్యారం సంయుక్త మండల కమిటీ ఆధ్వర్యంలో లెనిన్ 53వ జయంతి మరియు సిపిఐ ఎంఎల్ 54 ఆవిర్భావ వేడుకలు శనివారం మండలంలోని కొత్తపేట, కోటగడ్డ, ఇరుసలాపురం గ్రామాలలో ఎర్ర జెండా ఎగురవేసి ఘనంగా ఆవిర్భావ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా బయ్యారం సంయుక్త మండల కార్యదర్శి బిల్లా కంటి సూర్యం మాట్లాడుతూ ఏప్రిల్ 22 నాటికి సిపిఐ ఎంఎల్ పార్టీ ఏర్పడి 54 వసంతాలు అయిందని అలానే ఇదే రోజు మార్క్సిస్ట్ ఉపాధ్యాయుడు లేనిన్ జయంతిని కూడా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఇంటి స్థలం లేని వారికి రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించాలని, రేషన్ షాపుల ద్వారా 12 రకాల నిత్యవసర సరుకులు, 10 కేజీల సన్న బియ్యం, వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఒంటరి మహిళలకు పెన్షన్స్ వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. రాబోయే కాలంలో బిజెపి ప్రభుత్వం ముందుకు తీసుకొస్తున్న ఫాసిజానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులంతా ఏకమై ఈ బీజేపీ ప్రభుత్వం వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు ఉమ్మగాని సత్యం, నూతక్కి మధుసూదన్ రావు, పూజలు లచ్చయ్య,కత్తి అశోక్ పాల్గొన్నారు.

చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహోపాధ్యాయుడు లెనిన్

నవతెలంగాణ-కొత్తగూడ

మార్క్స్ ఎంగెల్స్ తర్వాత మహోపాధ్యాయునిగా చరిత్రలో చిరస్థాయి స్థానం సంపాదించుకున్న మహనీయుడు ఐవి లెనిన్ అని సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బుర్క వెంకటయ్య కొనియాడారు. ప్రపంచ విప్లవకారుడు లెనిన్ 153 వ జయంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని న్యూ డెమోక్రసీ పాలడుగు కష్ణ స్మారక భవనం ముందు ఎర్ర జెండా ఎగర వేశారు. అనంతరం కార్యాలయంలో లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన వాళ్ళకి మహోపకారం చేసిన లెనిన్ మార్క్సిస్టు సిద్ధాంతాన్ని నిర్దిష్టంగా అమలు చేయడం ఎలాగో కార్మిక వర్గానికి బోధించాడన్నారు. మార్క్సిజం అనే శాస్త్రీయ సిద్ధాంతాన్ని మరో మెట్టు పైకి తీసుకుపోయి ఒక కళగా మార్చాడన్నారు. మార్క్స్ ఎంగిల్స్ సిద్ధాంతం మార్క్సిజంగా, లెనిన్ సిద్ధాంతం లెనినిజం గా మారిందన్నారు. మా సిద్ధాంతం పిడివాదం కాదు అది ఆచరణకు కరదీపిక అన్నారని చెప్పారు. ఏ నినాదం వెనుక ఎవరి ప్రయోజనాలు దాగున్నాయో తెలుసు కోనంత కాలం ప్రజలు మోసపోతూనే ఉంటారని నిజంగా ముఖ్యమైన మౌలికమైన ఆర్థిక రాజకీయ సమస్యల నుంచి ప్రజల దష్టిని మరల్చడానికి ప్రగతి నిరోధక పెట్టుబడిదారి వర్గం ప్రయోజనాల కోసం ప్రతి దేశంలోనూ మత కలహాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య వైశ్యామ్యాలను సష్టించి వారి స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటుందని ఆనాడే మహోపాధ్యాయుడు లెనిన్ చెప్పాడని గుర్తు చేశారు. దేశాన్ని పట్టిపీడిస్తున్న బ్రాహ్మణీయ హిందూ మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేకంగా లెనిన్ పోరాట స్ఫూర్తితో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నిర్వహిస్తున్న ప్రజా ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఓ డబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆగబోయిన నర్సక్క, పిడిఎస్ యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీశైలం, ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు బూర్కబుచ్చి రాములు,మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి యుగంధర్, న్యూ డెమోక్రసీ సర్పంచ్ లు సనప నరేష్, కల్తీ రమా వెంకన్న, న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు గట్టి సురేందర్, గజ్జి సోమన్న, పసునూరి రాజమల్లు, జీవన్, సాంబరాజు, నిర్మల, పూలమ్మ పాల్గొన్నారు.



మాలల మల్లయుద్ధభేరి సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-జనగామ

ఈనెల 24వ తేదీన కాకినాడలో నిర్వహించు మాలల మల్లయుద్ధభేరి సభను జయప్రదం చేయండి అని ఆసంఘం నాయకులు గద్ద సాయికుమార్, గూనిగంటి నరేశ్ లు పిలుపునిచ్చారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలో మాలల మల్లయుద్ధ బేరి మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజనుల హితమే మాలమహానాడు అభిమతం అని అన్నారు. బహుజనుల హక్కుల సాధనకే కాకినాడ లో మాలల మల్లయుద్ధభేరి మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మాలలో సంఘటితంగా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాల మహానాడు స్టేట్ యూత్ ప్రధాన కార్యదర్శి గూనిగంటి చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల భాస్కర్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చెవుల రాజేష్ , టౌన్ నాయకులూ మేకల బాబు, బందెల నరసింహులు పాల్గొన్నారు.

ఐదు రూపాయలకే 20 లీటర్ల స్వచ్ఛమైన త్రాగునీరు



నవతెలంగాణ-గోవిందరావుపేట

కేవలం ఐదు రూపాయలకే 20 లీటర్ల స్వచ్ఛమైన ప్యూరిఫైడ్ త్రాగునీటిని ప్రజలకు అందిస్తున్నట్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని పసర గ్రామంలో పిఎసిఎస్ కాంప్లెక్స్ లోఎల్లారెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో వేసవికాలంలో పసర గ్రామస్తులకు ఐదు రూపాయలకే 20 లీటర్ల స్వచ్ఛమైన త్రాగునీటిని అందించేందుకు కార్యాచరణ రూపొందించి సోమవారం ప్రారంభించనున్నట్లు తెలిపారు.

వేసవిలో ప్రజలకు చల్లటి శుద్ధి చేసిన త్రాగునీటిని అందించాలని ఉద్దేశంతో ఈ ప్రాజెక్టును పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సుమారు నాలుగు లక్షల రూపాయల పిఎసిఎస్ సొంత నిధులతో గంటకు రెండు వేల లీటర్ల సామర్థ్యం గల యంత్రాలతో నిరంతరం నీటిని అందించేందుకు సిబ్బందిని సన్నద్ధం చేసినట్లు తెలిపారు. ఐదు రూపాయల కాయిన్‌గాని లేదా రీఛార్జి కార్డు ద్వారాగాని వినియోగదారులు ప్లాంట్ నుండి నీటిని తీసుకు వెళ్లవచ్చని సూచించారు.



భాదిత కుటుంబాలకు భరోసా

నవతెలంగాణ-మంగపేట

ఈ నెల 16న మండలంలోని మంగపేట, మల్లూరు గ్రామాల్లో కుటుంబ సభ్యులను పోగొట్టుకుని భాదలో ఉన్న కుటుంబాలను మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మల్లూరుకు చెందిన చిన్నాల చక్రధర్ కూతురు జాన్సీరాణి భర్త ఆయన కుటుంబ సభ్యుల వేదింపులకు గురై ఉరి వేసుకుని మృతి చెందగా ఆయనను పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అదే విధంగా మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు ఎస్కే యాకుబ్ పాషా సైతం అనుమానస్పదంగా మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు, మల్లూరుకు చెందిన గోనె సరోజన కుటుంబాన్ని సైతం పరామర్శించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నెమలి నర్సయ్య మాదిగ, టీడబ్ల్యుటీయూ రాష్ట్ర అధ్యక్షులు పొదెం క్రిష్ణప్రసాద్, నాయకపోడ్ దెబ్బ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ గాలి సమ్మయ్య, మహాజన సోషలిస్టు పార్టీ ములుగు నియోజక వర్గ ఇంచార్జ్ వావిలాల స్వామీ, మహాజన సోషలిస్టు పార్టీ మంగపేట, ఏటూర్ నాగారం మండల ఇంచార్జ్ గుగ్గిళ్ల సురేష్, వావిలాల సాంబశివరావు, గ్రామపంచాయతీ మహజన పారిశుధ్య కార్మికులు, ఉద్యోగుల సమాఖ్య ములుగు జిల్లా నాయకులు లంజపల్లి రవి, రావుల రాజేశ్వర్ రావులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం : ఎమ్మెల్యే






నవతెలంగాణ-నర్మెట్ట

రైతుల సం క్షేమమే కేసీఆర్ లక్ష్యం జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. శనివారం నర్మెట్ట మండలంలోని మచ్చు పహాడ్, మలకపేట, గ్రామాల్లో ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన ప్రారంభించారు. ఆనంతరం మాట్లాడుతూ రైతుల కష్టాలు తెలిసిన రైతుబిడ్డగా సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలోని రైతుల క్షేమమే ధ్యేయంగా రైతులందరికీ 24 గంటల కరెంటును ఇస్తూ, రైతులకు ప్రతి సంవత్సరం ప్రతి ఎకరాకు పదివేల రూపాయలు రైతు బంధునిస్తూ, రుణమాఫీ చేస్తూ రైతులను ఆదుకుంటుందని అని అన్నారు. తెలంగాణలో రిజర్వాయర్ల ద్వారా గోదావరి జలాలు సాగు నీరునిస్తూ రాష్ట్రంలో ఎన్నో లక్షల ఎకరాల బీడు భూములు సాగుకు నోచుకోని తెలంగాణ మొత్తం సస్యశ్యామలం చేసిన ఘనత కెసిఆర్‌కి దక్కుతుందని ఉన్నారు. రైతులపై అడ్డగోలుగా భారం మోపుతూ తుందనిన్నరు. బీజేపీ పార్టీని బొందపెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్, సర్పంచి రామిని శివరాజు, ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్ది రాజి రెడ్డి, టీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు సురేష్, నీరటి సుధాకర్ వస్ ఎంపీపీ అగి రెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి డి. సంతోశీ, ఉపసర్పంచ్ కొంపెల్లీ రాజు, బీఆర్ఎస్ నాయకులు రైతులు వార్డు సభ్యులు, ఏపీమ్ నాగేశ్వర్, సీసీలు ఐకేపీ నిర్వకులు పాల్గొన్నారు.


బచ్చన్నపేట : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి రైతులు లబ్ధి పొందాలని శనివారం మండలంలోని బండ నాగారం, లక్ష్మాపూర్ బోనకొల్లూరు కట్కూరు గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ రైతుల బాగోగులు చూస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. ఎవరు కూడా దళారులకు ధాన్యాన్ని విక్రయించద్దని కోరారు. ఈ కార్యక్రమంలో కోపరేటివ్ సొసైటీ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, జిల్లా జడ్పీ వైత్కస్ చైర్పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మీ, ఎంపీపీ భావన నాగజ్యోతి ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు రైతులు పాల్గొన్నారు.

కొడకండ్ల : రైతు సంక్షేమమే ప్రభుత్వ సంకల్పమని ఉమ్మడి వరంగల్ డిసిసిబి వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర రెడ్డి అన్నారు. శనివారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలో రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సౌకర్యార్థం కోసమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు ఎవరు దళారీలకు అమ్ముకోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలనేని ధాన్యం కొనుగోలు చేసుకుని ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2060 బి గ్రేడ్ ధాన్యానికి 2040 మద్దతు ధర ప్రభుత్వం అందిస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్విని చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య జెడ్ పి టి సి సత్యమ్మ ఎంపీపీ జ్యోతి మార్కెట్ చైర్మన్ రాము రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ స్థానిక సర్పంచ్ మధుసూదన్ ఎంపిటిసి విజయలక్ష్మి అమరేందర్ రెడ్డి వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.శనివారం మండలంలోని నాంచారి గోపాలగిరి, గుర్తురు గ్రామంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాదరావు,సర్పంచ్ మోత్కూరి రవీంద్రచారి, శ్రీనివాసరావులతో కలిసి పీఏసీఎస్ చైర్మన్ హరిప్రసాద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అన్నదాతలకు మేలు చేయాలని 'ఏ' గ్రేడ్ రకానికి 2,060, రూపాయలు, మామూలు రకానికి 2,040 రూపాయల మద్దతు ధర అందచేస్తున్నారని ఈ విషయంలో రైతులెవరూ బయట ధాన్యం అమ్మకాలు చేయకుండా మద్దతు ధర ఎక్కువగా వచ్చే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలని కోరారు.రైతులు వడ్లు ఆరబోసి తాలు లేకుండా 17శాతం తేమ వచ్చేలా ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తిగా రైతుల పక్షపాతి అని, రైతులకు 24 గంటల విద్యుత్, పెట్టుబడి సాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని తెలిపారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్ళు చేసిన 48 గంటల్లో (రెండు రోజుల్లో)నే వారి ఖాతాల్లోకి నగదు జమ చేయడం జరుగుతుందని, ఈ విషయంలో నిధుల కొరత ఏ మాత్రంలేదని స్పష్టం చేశారు. రైతులకు మంచి చేసే ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఉండగా ఎవరూ దిగులు చెందాల్సిన అవసరం ఏ మాత్రంలేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీతఊట మురళి, ఎంపీటీసీ మెరుగు మాధవి రమేష్ గౌడ్ పిఏసిఎస్ డైరెక్టర్ ప్రకాష్ గౌడ్ రైతులు ,నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.







విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మహబూబాబాద్

ఈనెల 29 30న మహబూబాబాద్ లో నిర్వహించే భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాజకీయ, విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గుగులోతు సూర్య ప్రకాష్ కోరారు శనివారం పట్టణ కేంద్రంలో బానోతు సింహాద్రి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో గుగులోతు సూర్య ప్రకాష్ హాజరై మాట్లాడారుతే దేశంలో విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తు, విద్యా కాషాయకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని కొనియాడారు. శాస్త్రీయ విద్యా విధానం కోసం అందరికీ సమాన విద్యా కావాలని భవిష్యత్తులో జరిగే పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ క్లాసుల లో భవిష్యత్ పోరాటాలు, నిర్మాణం,శిక్షణ తరగతులు ఇవ్వబడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి,మురళి,విష్ణు,రాహుల్,నితిన్,వినోద్,సునీల్,ప్రవీణ్,నవీన్ పాల్గొన్నారు.

వేసవి సెలవుల్లో పిల్లలు జాగ్రత్త

నవతెలంగాణ-లింగాలఘనపురం

ఈత సరదా విషాదం కాకూడదు, తల్లిదండ్రులు తమ పిల్లలను జాలాశయాల, చెరువులు, కాలువలు, కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ ఐ ప్రవీణ్ అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూగ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో సర్పంచులు, ప్రజా ప్రతినిధులు జలాశయాల వద్ద హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయాలి.వేసవి కాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతోఎంతో మంది పిల్లలు, యువకులు ఎండ వేడి నుంచి సేద తీరడానికి, ఈత నేర్చుకోవడానికిజాలాశయాల వద్దకు ఈతకు వెళ్తుంటారు.. ఈత నేర్చుకునే పిల్లలు తల్లిదండ్రుల, పెద్దల సమక్షంలో జాగ్రత్తలు వహించి ఈత నేర్చుకోవాలి. ప్రమాదాలు జరగకముందే మీ పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త ఉండాలని తెలిపారు.

లేబర్ కమిషనరేట్ ఎదుట ధర్నా జయప్రదం చేయండి

నవతెలంగాణ-జనగామ

హమాలి కార్మికులకు భవన నిర్మాణ కార్మికుల వలే సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 29న హైదరాబాద్‌లోని రాష్ట్ర లే బర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ఒక్కరోజు ధర్నాలో హామాలీలు అందరు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి రాపర్తి రాజు పిలుపు నిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని సిఐ టియు కార్యాలయంలో చలో హైదరాబాద్ ధర్నా పోస్టర్ల ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రాపర్తి రాజు మాట్లాడుతూ హామాలీలకు 50 కేజీలకు మించిన బరువును నిషేధించాలని, పని గంటలు, పని భద్రత, గుర్తింపు కార్డులు, పని భద్రత, కనీస వేతనాలు, పిఎఫ్, ఇ ఎస్ ఐ సౌకర్యం, పెన్షన్ వంటి చట్ట బద్ధ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఐకెపి హమాలీలకు ప్రభుత్వమే బిల్లులు చెల్లించాలని ప్రమాద భీమా, ఆరోగ్యభీమా, ప్రభుత్వ గోదాంలో పని చేసే హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించి ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో వేలాది గా హమాలి కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు . ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి సుంచు విజేం దర్, తెలంగాణ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు అపరాధపు రాజు, జిల్లా నాయకులు బైరగోని బాలరాజు గౌడ్, అన్నే బోయిన రాజు పాల్గొన్నారు.

యూత్ కన్వీనర్‌కు సన్మానం

నవతెలంగాణ-ములుగు

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో బిసి జాతీయ సంక్షేమ సంఘం జిల్లా యూత్ కన్వీనర్‌గా తోటకూరి శ్రీకాంత్ నూతనంగా ఎన్ని కైన సందర్భంగా శనివారం ఆయనను సంఘం నాయకులు శాలువాతో సత్కరిం చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ జాతీయ బిసి సం క్షేమ సంఘం బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని,తన పై నమ్మకంతో తనను యూత్ కన్వీనర్ గా నియామకానికి సహకరించిన ములుగు జిల్లా కన్వీనర్ బట్ట మురళీకష్ణ,జాతీయ బీసీ సంఘం జిల్లా నాయకులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో ముంజల బిక్షపతి, రాజు, దేవేందర్,కౌశిక్ పాల్గొన్నారు.

మృతునికి కుటుంబానికి అండగా బీజేపీ

నవతెలంగాణ-ములుగు

వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఉడుత కొ మురయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం వర్ధని కుటుంబ సభ్యు లను భారతీయ జనతా పార్టీ నాయకులు 50 కేజీల బియ్యం, నిత్యావసర సరకు లు అందించి, పరామర్శించి అండగా నిలిచారు. ఈ సందర్భంగా బిజెపి ము లుగు అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, తెలంగాణ పాలసీ రీసెర్చ్ ఇన్ ఛార్జ్ రాజు నాయక్, మండల అధ్యక్షుడు భూక్య జవహర్‌లాల్ మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకునేందుకు బిజెపి ఎప్పుడూ సిద్ధంగాఉంటుందని, కార్యకర్తలను కంటికి రెప్ప లా కాపాడుకుంటామని అన్నారు. కార్యక్రమంలో యువ మోర్చ అధ్యక్షులు రాజు ఎస్టీ మోర్చా నాయకులు వినోద్, సీనియర్ నాయకులు కారుపోతుల యాదగిరి, కారుపోతుల దేవేందర్ గౌడ్, సంతోష్, శ్రీధర్, రమేష్, సుమన్ రావు, ధరమ్ సిం గ్, రూప్ సింగ్,సురేష్, గువ్వ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర వెల్ఫేర్ అసోసియేషన్

నవతెలంగాణ-వెంకటాపురం

తెలంగాణ రాష్ట్ర వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ రెడ్డి ముఖ్య సలహా దారుని గా సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాస రెడ్డిని నియమిస్తూ శనివారం అసంఘం అధ్యక్షులు నల్లా సంజీవ రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ వృద్ధులు,మహిళలు, యువకులకు సంబంధించిన చట్టపరమైన హక్కుల కొరకు నిరంతరం కృషి చేస్తానన్నారు.ఏజన్సీ చట్టాలపై అవ గాహన కల్పిస్తామన్నారు.తమపై నమ్మకంతో రెడ్డి సామాజిక వర్గ ముఖ్య సలహా దారుగా బాధ్యతలు అప్పగించిన నల్లా సంజీవ రెడ్డి ,రాష్ట్ర అధ్యక్షులు కైలా దేవేం దర్ రెడ్డిల సూచనల మేరకు రెడ్డి సామాజిక వర్గ కృషికి సలహాలు ,సూచనలు అందిస్తా మని తెలిపారు.ఏజన్సీ మండలంలోని వెంకటాపురంలో జన్మించిన పిట్టా శ్రీనివాస రెడ్డి సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయవాదిగా వుంటూ ఏజన్సీ సమ స్యల సాధనకు తనవంతు సాయం చెస్తున్నాడు. అంతే కాకుండా వెంకటాపురం శ్రీవెంక టేశ్వర స్వామి ఆలయ గాలి గోపుర నిర్మాణానికి రూ.30 లక్షలకు పైగా రాళం గా ఇచ్చి నిర్మాణం పనులు చేపట్టారు.మండల కేంద్రంలో సమస్యలు ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తున్నారు. అదే క్రమంలో రెడ్డి సామాజిక వర్గానికి రాష్ట్ర ముఖ్య సలహాదారుగా ఎంపిక కావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఏజన్సీ ప్రజలు.

విద్యుత్ షాక్‌తో సరిహద్దు పోలీస్ మృతి

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలంలో ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్ తగిలి భారత సరిహద్దు ప్రాంతం లో విధులు నిర్వహించే పోలీస్ మత్యువాతపడ్డాడు.వాజేడు మండలం శ్రీరామ్ నగర్ గ్రామానికి చెందిన తాటి మనోజ్ అరుణాచల ప్రదేశ్ రాష్ట్ర సరిహ ద్దు ప్రాంతంలో (ఐటీబిపి)పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. సెల వుపై ఇంటికి వచ్చిన మనోజ్ కూలర్‌లో నీళ్లు పోస్తున్న క్రమంలో విద్యుత్ షాక్ కొట్టగా గమనించిన కుటుంబ సభ్యులు ఏటూరునాగారం హాస్పిటల్‌కి తరలిం చారు. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లుగా ధ్రువీకరించినట్లు కుటుంబ సభ్యు లు తెలిపారు.సెలవుపై ఇంటికి వచ్చిన వ్యక్తి విద్యుత్ షాక్‌తో మృతి చెండడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్వతం అవుతున్నారు.

ప్రతీ ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలి

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రవెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మహాలక్ష్మి డెకరేషన్ నిర్వాహకులు రేపాల అశోక్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అలవర్చుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.శనివారంమండల కేంద్రంలో శ్రీ మహాలక్ష్మి డెకరేషన్స్, టెంట్ హౌస్ యజమాని, రేపాల.అశోక్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దహార్తిని తీర్చేందుకు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జిల్లా జడ్పి ఫ్లోర్ లీడర్ పూస్కూరిశ్రీనివాస రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్, సర్పంచ్ విరమనేని యాకాంతారావు ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు,బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు పాము శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య,పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కడుదుల కరుణాకర్ రెడ్డి,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రంజాన్ పండుగను పురస్కరించుకొని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం నియోజకకేంద్రంలో ఈద్గా ప్రార్ధనల్లో పాల్గొన్నారు. రంజాన్ ఉపవాస దీక్షల ద్వారా ఆధ్యాత్మిక చింతన స్ఫూర్తితో 'ఈద్ ఉల్ ఫితర్' వేడుకల్ని కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్లా దీవెనలతో ప్రజలంతా కలిసి మెలిసి సుఖసంతో షాలతో జీవించేలా భగవంతున్ని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ముస్లిం మైనారిటీల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందిస్తూ వారికి మేలు చేస్తుందని అన్నారు. గడిచిన 9 ఏళ్లలో మైనార్టీల సంక్షే మం అభివృద్ధి కోసం దాదాపు 13 వేల కోట్లు ఖర్చు చేసిందని అన్నారు తెలం గాణలో అమలవుతున్న ముస్లిం మైనారిటీ అభివద్ధి మోడల్ ను దేశవ్యాప్తంగా విస్తరింపచేసేందుకు సీఎం కేసీఆర్ పాటుపడుతున్నరని, ప్రజలంతా కేసీఆర్ పాలనను ఆశీర్వదించాలని కోరారు. ఈకార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు మహ బూబ్ పాషా, ఎండీ దస్తగిరి, ఖలీం, రహ్మతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

జనగామలో వడగండ్ల వర్షం

నవతెలంగాణ-జనగాం

జనగామ మండలంలోనిపలు గ్రామాలలో శనివారం సాయంత్రం వడగళ్ల వర్షం కురిసింది. భారీగా కురిసిన వడగళ్ల వర్షానికి వరి పంట నేల వాలింది. చేతి కంది వరి కోసే సమయంలో వడగండ్ల వర్షం కొరయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా మండలంలోని ఓబుల్ కేశవపూర్, సిద్ధం కి, పసురమట్ల, షామీర్పేట వడ్లకొండ వెంకిర్యాల, గానుగపహాడ్ పెద్దపహాడ్ తది తర గ్రామాలలో వడగళ్ల వర్షం కురిసింది.దీంతో కోయడానికి సిద్ధంగా ఉన్న వరి చేసులు వార్డులు నేలరాలాయి. చేతికందే సమయంలో పంట నేల రాలడం తో రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగలా చేయాలి

ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 25న గ్రామ గ్రామాన పండుగల చేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పిలుపు నిచ్చారు. శనివారం కేసముద్రం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతుతూ పార్టీ జెండాను ఆవిష్కరించి ఘనంగా జరుపుకోవాలని సూచించారు. నియోజక వర్గ స్థాయిలో సుమారు 3వేల మంది పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకుల తో ఈ నెల 25వ తేదీన మహబూబాబాద్ నియోజకవర్గ కేంద్రం పార్టీ విస్తత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి హాజరయ్యే పార్టీ ప్రతినిధులు విధిగా గులాబీ రంగు చొక్కాలు, మహిళలు గులాబీ రంగు చీరలు ధరించాలని సూచించారు. 25వ తేదీలోగా ప్రతీ గ్రామంలో జెండా గద్దెల నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలిపారు. 25వన ఉదయం మహబూబాబాద్ నియోజకవర్గం లోని అన్ని గ్రామాలు మండల కేంద్రాలలో బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ చేసుకొని సమావేశానికి హాజరుకావాలని అన్నారు.జెండా ఆవిష్కరణ వేడుకలలో సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, తెలంగాణ వాదులు విద్యావంతులు, ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. మహబూబాబాద్‌లోని నందన గార్డెన్ లో నిర్వహించనున్న నియోజకవర్గంలో 11 గంటలకు జరుగనున్న ప్లీనరీకి అధిక సంఖ్యలో తరలిరావా లని పిలుపునిచ్చారు. ఈనెల 27న హైదరాబాదులో జరగనున్న ప్లీనరీకి ముఖ్య నాయకులు రావాలని సూచించారు. ప్రపంచ చరిత్రలో నిలిచిపోయే విధంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు నామకరణం చేయడం గర్వించదగిన విషయమన్నారు. ఈ నెల 30న సీఎం కేసీఆర్ సచివాలయాన్ని ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ మండల ముఖ్యనాయకులు, అనుబంధ సంఘ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : కేసముద్రం మండలంలోని క్యాంపు కార్యాలయంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అందచేసారు.



కేసముద్రం మండలంకు చెందిన అనారోగ్యానికి గురైన 15 మంది బాధితులకు మంజూరైన నాలుగు లక్షల ఎనభై ఐదు వేల అయిదు వందల రూపాయల (4,85,500) చెక్కులనులి అందచేసారుబి.ఆరోగ్య శ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాదులకు, పేదలను ఆదుకోవడం కోసం సిఎం కెసిఆర్ లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారని లిఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ తెలిపారు.ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో ప్రజాకర్షక పథకాలను రూపకల్పన చేసిన సిఎం కెసిఆర్ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, బంగారు తెలంగాణ నిర్మాణమే ముందుకు సాగుతు న్నారని బానోత్ శంకర్ నాయక్ తెలిపారు.సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మం జూరు చేసిన సిఎం కెసిఆర్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ధన్యవాదాలు తెలి పారు కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన సంజీ కి 2,50,000 రూపాయలు మంజూరు చేసిన బానోత్ శంకర్ నాయక్ కేసముద్రం మండల ముస్లిం సోదర సోదరిమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కేస ముద్రం తహసీల్దార్ ఫరీదుద్దీన్ గుండెపోటుతో మృతి చెందగా స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి 2 నిమిషాలు మౌనం పాటించిన ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ బిఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ నీలం సుహా సిని దుర్గేష్, ప్రధాన కార్యదర్శి కమాటం శ్రీనివాస్, రైతు కో ఆర్డినేటర్ దామర కొండ ప్రవీణ్, సత్యనారాయణ రావు, రావుల రవి చందర్ రెడ్డి, మోడెం రవీందర్, వీరు నాయక్, హరీష్ నాయక్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఈ-శ్రమ్ పోర్టల్‌పై అవగాహన కల్పించాలి : కలెక్టర్

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

అసంఘటితరంగ కార్మికులకు ఈ-శ్రమ్ పోర్టల్ పై అవగాహన కల్పించాలిన జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య శనివారం ఒక ప్రకటనలో కోరారు. కార్మికులందరిని ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేయించి వారికి సామాజిక భద్రత సంక్షేమ పథకాలను అందించేందుకు ప్రభుత్వం ఈ పోర్టల్‌ను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఇందులో చేరిన ప్రతి కార్మికునికి 12 అంకెలు గల ప్రత్యేక గుర్తింపు కార్డు, యూనివర్సల్ ఐడెంటిఫికేషన్ నెంబరు ఇస్తారని, ఈ కార్డు ద్వారా ప్రభుత్వం అందించే అన్ని రకాల సామాజిక భద్రత పథకాలు, వివిధ సంక్షేమ పథకాలు వర్తిస్తాయని, ఇందులో చేరిన ప్రతి కార్మికునికి సంవత్సరం పాటు ప్రధాన మంత్రి సురక్షణ భీమా యోజన కింద రెండు లక్షల ప్రమాద, అంగవైకల్యం భీమా ఉచితంగా కల్పిస్తారని, వలస కార్మికులు ఎక్కడ ఉన్నారో గుర్తించి వారికి ఉపాధిని కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. 16 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల లోపు వయసు ఉన్న ఆదాయ పన్ను పరిధిలోకి రాని వారు, ఎంప్లాయిమెంట్, ప్రావిడెంట్ ఫండ్, ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ తదితర ప్రభుత్వ సౌకర్యాలు లేనివారు, అసంఘటి రంగ కార్మిక కేటగిరిలో తప్పనిసరిగా పని చేసిన వారు. చిన్న సన్న కారు రైతులు, వ్యవసాయ కూకలీలు, ఉద్యానవనాల పని వారు, నర్సరీలు, పాడి పరిశ్రమలు, ఉమ్మడి వ్యవసాయదారుల, మత్స్యకారులు, భవన దాని అనుబంధ రంగాలలలో పని చేసే వారు తాపీ మేస్త్రీలు, తవ్వకాలు, రాళ్ళుకొట్టే వారు, సెంట్రింగ్, రాడ్ బైండింగ్, ప్లంబింగ్, సానిటరీ, పెయింటర్స్, టైలర్స్, ఎటక్ట్రిషన్‌లు, వెల్డింగ్, ఇటుక సున్నం బట్టీలు, రెగ్యులర్‌లు, కాంక్రీట్ మిక్సర్స్, బావులు తొవ్వడం, పూడికలు తీయడం, డ్రెస్ మేకర్స్, చేతివృత్తుల వారు, చేనేత కార్మికులు, కమ్మర్లు, స్వర్ణకారులు, కుమ్మరులు, క్షురకులు, బ్యూటీ పార్లర్లో పని చేసే వారు, చర్మకారులు, రజకులు, స్వయం ఉపాధి వీధి వ్యాపారులు, గోపుడు బండ్ల వ్యాపారులు, ఇళ్ళ వద్ద వస్తువులు తయారు చేసే వారు, కల్లు గీత కార్మికులు, రిక్షా కార్మికులు, కొరియర్ బాయ్స్, ఇంటి వద్ద వైద్య సేవలు అందించే వారు, కమీషన్ పద్దతిలో వస్తువులను సరఫరా చేసే వారు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలు, ఆశా వర్కర్స్‌లు, స్వయం సహాక సంఘాల సభ్యులు, అంగన్వాడీలు, మధ్యాహ్న భోజన వర్కర్‌లు, విద్యా వాలంటీర్లు, హమాలీలు, లోడింగ్ అన్ లోడింగ్ దుకాణాల్లో పని చేసే వారు ఈఎస్ఐ, పిఎఫ్ లేని వారు, ఆహార పరిశ్రమ, బేకరి, పాల ఉత్పత్తులు ఫాస్ట్ ఫుడ్స్ తయారీదారులు, వలస కార్మికులు ఈ పథకానికి అర్హులని తెలిపారు. ఈ పథకంలో నమోదు కోసం కేవైసి కలిగిన ఆధార్ కార్డు, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్ ఎంటర్ చేయగానే ఫోన్‌కు ఓటిపి వస్తుందని చెప్పారు. కార్మికులందరికి ఈ పోర్టల్‌పై అవగాహన కల్పించేందుకు సమావేశాలు, సమీక్షలు నిర్వహించి క్షేత్ర స్థాయిలో సమాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని చేపట్టిందని, ఇందులో పైన తెలిపిన వారు చేరి సామాజిక భద్రత వారి కుటుంబాలకు భరోసా కల్పించాలని కలెక్టర్ కోరారు. మరిన్ని వివరాల కొరకు జిల్లా కలెక్టరేట్‌లోని కార్మిక శాఖ కార్యాలయంలో 9182073288, 9949196247 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

రజక వృత్తిదారులు ఐక్యంగా ఉద్యమించాలి

నవతెలంగాణ -స్టేషన్ ఘన్ పూర్

రజక వృత్తి దారులు తమ హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని ఆ సం ఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జ్యోతి ఉపేందర్ పిలుపునిచ్చారు. శనివారం మండ లంలోని ఇప్పగూడెంగ్రామంలో జిల్లా అధ్యక్షుడు మైలారపు వెంకటేశ్వర్లు అధ్యక్ష తన ఆ సంఘం నాయకులతో కలిసి జిల్లా మహాసభల గోడ పత్రిక ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరజక వృత్తిదారుల సంఘం 23 సంవ త్సరాలు పూర్తి చేసుకుని సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నదని, వత్తిని కాపాడే క్రమంలో అనేక పోరాటాలు నిర్వహించిన రజక సోదరులు, పోరాటాల గడ్డ ఐలమ్మ స్ఫూర్తితో అనేక పోరాటాలు జరిపామని తెలిపారు. జిల్లా కేంద్రంలో రజక వృత్తి దారుల సమస్యల పరిష్కారానికి సంఘటితమై సంఘం రాష్ట్ర మూ డవ మహాసభలను ఈనెల 29,30 న జిల్లా కేంద్రంలో వైష్ణవి గార్డెన్ నందు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర మహాసభలకు పెద్దఎత్తున తరలివచ్చి జయ ప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రవి, గ్రామ శాఖ అధ్యక్షుడు కొలిపాక భానుచందర్, కార్యదర్శి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు అనిల్, మల్లయ్య, రఘు రాములు, వెంకటయ్య, శివ, శంకర్, కిష్టయ్య, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపుల్లో ప్లాస్టిక్ బియ్యం

నవతెలంగాణ-దంతాలపల్లి

ప్రభుత్వ చౌక ధరల దుకాణం నుంచి సరఫరా చేస్తున్న బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం ఉండడంతో మండలంలో పలువురిని ఆందోళనకు గురిచేస్తోంది. మండ లంలోని కుమ్మరి కుంట్ల దంతాలపల్లి, ఆయా గ్రామాల్లో మహిళలు రేషన్ దుకా ణానికి వెళ్లి బియ్యం తెచ్చుకొని వాటిని నానబెట్టగా కొన్ని బియ్యం అడుగు భాగాన మరికొన్ని పైకి తేలేయి. వాటిని గమనించిన మహిళలు చేయితో పట్టుకొని చూ డగా బియ్యం ఉండాల్సిన పరిమాణం, ఆకారం భిన్నంగా ఉండడంతో పరిశీలిం చగా అవి ప్లాస్టిక్ బియ్యంగా నిర్ధారణ అయింది. వెంటనే ఆ మహిళలు ఎవరికీ చెప్పాలో తెలియక ఇంటి పక్కన వారితో మాట్లాడుతుండగా ఆ విషయం తెలు సుకున్న నవతెలంగాణ విలేకరి ఆ బియ్యాన్ని చూడగా బియ్యపు గింజ కంటే ఎక్కు వ సైజు కలిగి ఉండటం, అలాగే నోటితో కొరికితే తొందరగా నలగకపోవడం గమనించారు. పలు గ్రామాలల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన చౌకదుకాణంలో ప్లాస్టిక్ బియ్యం ఇస్తున్నారు. పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. సన్న బియ్యం పేరుతో ప్లాస్టిక్ బియ్యాన్ని పేద ప్రజలకు ఇస్తున్నారు. రేషన్ డీలర్లు సరఫరా చేసే బియ్యంలో కిలోకు 100 నుండి 150 గ్రాముల వరకు ప్లాస్టిక్ రైస్ కలిసి ఉంటున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ బియ్యంతో చేసిన అన్నం తిన్న ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందు తున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన బియ్యంలోనే ప్లాస్టిక్ బియ్యం ఉన్నాయా? లేదా రేషన్ షాప్ నిర్వాహకులు ఆ బియ్యంను కల్తీ చేశారా? అనే విషయం తెలి యాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు ఈ అంశంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. మరి కొంత మంది అయితే అసలు ఆ బియ్యాన్ని తీసుకునేందుకు వెనుకాడుతున్నారు. తమకు అలాంటి రైస్ వద్దని అం టున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రేషన్ బియ్యం లో ప్లాస్టిక్ వస్తుందా లేక రేషన్ డీలర్లే ప్లాస్టిక్ని కలుపుతున్నారా అని పరిశీలించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన వంగూరి ఎల్లయ్య అనారోగ్యంతో మరణించడం వద్ద వారి కుటుంబ సభ్యులకు ఐదు వేలు ఆర్థిక సహాయం అందించినట్లు మాజీ జెడ్పిటిసిలు తెలిపారు. శనివారం మృతి చెందిన వంగూరు ఎల్లయ్య భౌతికయాని పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు నెల్లికుదురు మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటే శ్వర్లు సందర్శించి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మృతి గ్రామానికి తీరనిలోటు అని అన్నారు ఆ కుటుంబాన్ని ఆదుకునేం దుకు మా వంతు కషి చేస్తామని తెలిపారు కాంగ్రెస్ పార్టీ తరఫున మతి చెందిన కుటుంబ సభ్యులకు ఆర్థిక శాఖ అందించి భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కన్వీనర్ రత్నపురం యాకయ్య కిసాన్ మండల అధ్యక్షులు సలుగు పూర్ణచందర్ మండల అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్ వార్డు సభ్యులు హెచ్ అరుణ రవి బూత్ కమిటీ అధ్యక్షులు ఆకుల నరసయ్య ఎస్సీ సెల్ జిల్లా నాయకులు హెచ్ మల్లేష్ గారా రామచందర్ హెచ్ సోమయ్య కుల పెద్దమనుషులు హెచ్చు కిట్టం హెచ్ శ్రీను పాల్గొన్నారు.

యువత సన్మార్గంలో నడవాలి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ప్రతి వ్యక్తి సన్మార్గంలో నడుస్తూ సమాజ అభివద్ధికి కషి చేయాలని ఏఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. రంజాన్ వేడుకల సందర్భంగా శనివారం మండల కేంద్రం లోని తాళ్లగడ్డలోని ఈద్గా వద్దకు ఏఎస్పీ హాజరై ముస్లింలకు శు భాకాంక్షలు తెలిపారు. చిన్నారులకు రంజాన్ ప్రాముఖ్యతను వివరించారు. ముస్లింలు చిన్నా పెద్ద తేదా లేకుండా ఉపవాస దీక్షలను చేసి పండుగను ఘనంగా జరుపుకున్నారు. అలాగే ముస్లిం సోదరులు తెలిసిన వారికి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘులు ముస్లింలకు అలాయిబాలాయి ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. నూతన వస్త్రాలను ధరించి సంబురంగా జరుపుకున్నారు. అలాగే ఎస్సై రమేష్ కూడా ఈద్గా వద్ద ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అఫ్జల్‌పాషాకు పోలీసులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మజీద్ అధ్యక్షుడు వలిబాబా, కాంగ్రెస్ నాయకులు ఆయూబ్, గౌస్, రవి, టీఆర్ఎస్ నాయకులు ఖాజా, కిరణ్, రామకష్ణ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు

ఎందరో ఆత్మ బలిదానాలతో పోరాడి సాధించుకున్న తెలంగాణ సమగ్ర అభి వృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ అన్నారు మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్న తో కలిసి శనివారం సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల ఖమ్మం జిల్లాలో నిర్వహించబోయే నరస కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కదిలి వచ్చి కథను తొక్కలని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఖమ్మం జిల్లాలో జరగబోయే నిరసన కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని కొన్ని సమస్యల మీద వారు మాట్లాడతారని దానికోసం ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్లమెంటు పరిధి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని కోరినట్లు తెలిపారు కేసీఆర్ అన్ని మాయ మాటలు చెబుతూ కాలయాపనం చేస్తున్నాడు తప్ప ఎవరిని కూడా పట్టించుకోవడంలేదని ఆదరణ వ్యక్తం చెందారు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు కానీ మోసపూరిత మాటలతో అధికారం చేత పట్టుకొని ప్రజలను మోసం చేసిన తప్పు ఎవ్వరి గురించి పట్టించుకుని దాఖలు లేవని అన్నారు నిరుద్యోగ యువత రోజుకు ఆత్మబలిదానాలు చేసుకుంటున్నారని తెలిపారు విద్యార్థులు కష్టపడి చదివి పరీక్ష రాద్దామంటే లీకేజీ పేరు మీద యువతను పక్కదోవ పట్టించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు అధికారంలోకి వచ్చినప్పుడు ఇంటికి ఉద్యోగం ఇస్తా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తా యువతకు నగదు బదిలీ పథకం అని రైతులకు రుణమాఫీ చేయిస్తానని ప్రతి పేదవాడికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇస్తా అని చెప్పి ఇలా ఎన్నో మోసపూరిత మాటలు మాట్లాడుతూ ప్రజలను మోసపూరితనం చేస్తూనే తప్ప ఒకటి అమలు చేసిన దాఖలు లేవని అన్నారు కెసిఆర్ అధికారులకు వస్తే రెండు లక్షల రుణమాఫీ వస్తుందని నిత్యవసర వస్తువుల సరుకుల ధరలు తగ్గిస్తారని డీజిల్ పెట్రోల్ రేట్ కూడా తగ్గుతాయని గ్యాస్ రేట్లు కూడా తగ్గిస్తామని విద్య పై ప్రత్యేకమైన శ్రద్ధ చూపుతూ చర్యలు తీసుకుంటుందని అన్నారు కాంగ్రెస్ సహాయం లోనే గతంలో అన్ని రంగాల ప్రజలకు అనుకూలంగా పనులు జరిగాయని అన్నారు నేడు కేసీఆర్ అధికారులకు వచ్చినంక ఏ ఒక్కరు కూడా బాగుపడిన దాకా లేవని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ అధికార ప్రతినిధి కుమ్మరి కుంట్ల మౌనేందర్ ఓ బి సి మండల అధ్యక్షుడు వారి పల్లి పూర్ణచందర్ సాట్ల యాకయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ కన్వీనర్ రత్నపురి యాకయ్య పాల్గొన్నారు

ఘనంగా రంజాన్ వేడుక

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోని ముస్లిం సోదరులు రంజాన్ పర్వదిన పురస్కరించు కొని ముస్లిం సోదరుడు నమాజ్ చేసే ప్రత్యేక ప్రార్ధనలో నిర్వహించినట్లు మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి రహమాన్ తెలిపారు శనివారం ముస్లిం సోదరులు మసీ దులో ప్రత్యేక ప్రార్ధనలు చేసి అనంతరం ఈద్గా వద్ద సోదరులు అంతా కలిసి ప్రత్యేక ప్రార్థన చేసి కుటుంబ సభ్యుల సమేతంగా పండుగను నిర్వహిం చుకున్నా రు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లా భాష సొందుకాన్ జోహార్ పాష సుభాను సలీం అమీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్ స్టార్ యూత్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గార్ల

మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన వంగూరి కాశమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా రెడ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో 4500 రూపాయలను మతురాలి కుమారులు ఇస్తారి-ముత్తయ్యలకు యూత్ కమిటీ సభ్యులు, గ్రామపెద్దల చేతుల మీదుగా శనివారం అందజేశారు.కాశమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం అందించారు. అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న రెడ్ స్టార్ యూత్ కమిటీ చనిపోయిన కుటుంబాలకు అండగా ఉంటూ ఆర్థిక భరోసా కల్పించడం అభినందనీయం అని పలువురు గ్రామ పెద్దలు ప్రశంసించారు.ఆర్థిక సహాయం అందజేసిన వారిలో సిపిఎం సీనియర్ నాయకులు వి.వెంకటేశ్వర్లు,యం.నాగమణి, ఉప సర్పంచ్ సిహెచ్ ఎల్లయ్య, సభ్యులు వీరభద్రం, మాజీ ఎంపిటిసి వి.పద్మరెడ్ స్టార్ యూత్ సభ్యులు వి.కొండయ్య, సిహెచ్. కోటి, ఉపేందర్, డప్పు శ్రీను, చందు,వి.అశోక్,రణధీర్,కార్తీక్,సుధీర్, వినీత్,మహేష్,సిహెచ్. వెంకటేష్, వి.సునీల్, నరేష్ తదితరులు ఉన్నారు.

ముల్కనూరులో బలగం సినిమా ప్రదర్శన

నవతెలంగాణ-గార్ల

కుటుంబ బాంధవ్యాలను గుర్తు చేస్తూ మానవ జీవితాన్నికి సరికొత్త నిర్వచనాన్ని అందిస్తూ ఇటివల విడుదలైన సినిమా బలగం సినిమా ను శు క్రవారం రాత్రి ముల్కనూరు ఎంపిటీసి మాళోత్ వెంకట్ లాల్ ఆద్వర్యంలో గ్రామంలో ఉచితంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా వెంకట్ లాల్ మాట్లాడుతూ ప్రస్తుతం క్షణం తీరిక లేని ఉరుకుల పరుగుల జీవితంలో మనుషుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనురాగాలకు దూరమవుతున్న క్లిష్టమైన పరిస్థితులలో బలగం సినిమా ను ముందుకు తీసుకురావడం అభినందనీయం అన్నారు. ఈ సినిమా ను చూసిన ప్రతి ఒక్కరూ పాత రోజులను,కుటుంబ సంబంధాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగాలకు గురైయ్యారు. మంచి సినిమా ను ప్రదర్శించిన ఎంపిటీసి వెంకట్ లాల్ కు గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

మండలంలో 6 ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

నవతెలంగాణ-మంగపేట

రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో నడిచే ధన్యాం కొనుగోలు కేంద్రాలతనే రైతులకు ప్రభుత్వ మద్దతు ధర లభించి సకాలంలో డబ్బులు రైతుల చేతులకు అందుతుందని సొసైటీ చైర్మన్ తోట రమేష్ అన్నారు. శనివారం మండలంలోని మంగపేట, నర్సాపురం బోరు, కొత్తపేట, బుచ్చంపేట, వాడగూడెం, అకినేపల్లి మల్లారం గ్రామాల్లో ఒకే రోజు 6 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించి రైతులకు అందుబాటులో ఉన్నామన్నారు. ఆయా గ్రామాల్లోని రైతులు సొసైటీ ధన్యాం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించి ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడుకు 2060, సీ గ్రేడు 2040 రూపాయల మద్దతు ధర పొందాలన్నారు. వత్సవాయి శ్రీధర్ వర్మ, కుడుముల లక్ష్మీ నారాయణ, బాడిష నాగ రమేష్, పచ్చా శేషగిరి రావు, సిద్ధంశెట్టి వైకుంఠం, సొసైటీ డైరెక్టర్లు నర్రా శ్రీధర్, చిట్టిమల్ల రజిత సమ్మయ్య అచ్చె సత్యనారాయణ, సింగరబోయిన నర్సయ్య సొసైటీ సీఈవో షహమీర్ జగన్నాధరావు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు మడి శోభన్, చింత సంతోష్, గండి ధర్మరాజు, బంటు నర్సింహారావు, మండల ఉప్పలయ్య బాలిన రమేష్, రైతులు చిట్టూరి రామకష్ణ, పోతూరి కష్ణంరాజు, దాసరి ఈశ్వర్, పూసాల కనకం, మూగల మహేష్, మంచాల లక్ష్మయ్య, సామ మల్లారెడ్డి, జగదీష్, నూనె లింగయ్య, సిబ్బంది పాల్గొన్నారు

నిరహార ధీక్షను జయప్రధం చేయాలి

ఏపీఆర్ ఆదర్శ వర్కర్స్ యూనియన్

నవతెలంగాణ-మంగపేట

బిల్ట్ కార్మికులకు రావాల్సిన 92 నెలల జీతాలు, 83 నెలల పెండింగ్ పీఎఫ్ వెంటనే చెల్లించాలంటూ ఏపీఆర్ ఆదర్శ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 25న ఉదయం 8 గంటలకు చేపట్టిన నిరాహార ధీక్షకు హాజరై జయప్రధం చేయాలని శనివారం కమలాపురం అంబేద్కర్ సెంటర్ లో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2020 సెప్టెంబర్ 2 నుండి బిల్ట్ కాలనీలోని కార్మికుల గహాలకు కరెంట్ కట్ చేయడంతో కార్మిక కుటుంబాలు చీకట్లో గడుపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై కార్మిక కుటుంబాలు రోడ్డునపడి ధర్నాలు రాస్తారోకోలు చేసినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు న్యాయంగా రావాల్సిన పెండింగ్ జీతాలు, భత్యాలను పొందడానికి ఎన్సీఎల్టీ కోర్టును ఆశ్రయిస్తే 6 నెలల్లో పరిష్కరించాల్సిన సమస్యను 3 సంవత్సరాలకు పరిష్కరించడమే కాకుండా కార్మికులకు రావాల్సిన 92 నెలల జీతాలు, 83 నెలల పీఎఫ్ లకు కేవలం 9 కోట్లు ఇస్తామని చావు కబురు చల్లగా చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో బిల్ట్ కంపెనీ మూతపడిన 9 సంవత్సరాల్లో 55 మంది కార్మికులు వివిద కారణాలతో ప్రాణాలు విడిచారని వారి చావులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భాద్యత వహించాలని ఏపీఆర్ ఆదర్శ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అజంజాహీ మిల్లు మూతపడ్డ తర్వాత 30 వేల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా జీవనోపాదిని అందించిన బిల్ట్ కర్మాగారం మూతపడితే కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఎన్నికలు దగ్గర పడుతుండడంతో లబ్ధి పొందడానికి ఆ పార్టీలు బిల్ట్ కంపెనీ సమస్యను తెరపైకి తెచ్చి కార్మికుల, కార్మికుల కుటుంబాల ఓట్లు పొందే ప్రనయత్నం చేస్తున్నారని వీరి మాటలను నమ్మే పరిస్తితిలో ఎవరూ లేరనే విషయాన్ని రాజకీయ పార్టీల నాయకులు గమనించాలన్నారు.

బిల్ట్ భూములు కార్మికులకు అప్పగించాలి

నవతెలంగాణ-రఘునాథ్‌పల్లి

మండంలోని (నిడిగొండ)లో కలప డంపింగ్ కొరకు బిల్ట్ యాజమాన్యం కొనుగోలు చేసిన 56 ఎకరాల భూమిని కార్మికులకు అప్పగించి ఆదుకోవాలని ఏపీఆర్ ఆదర్శ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఎన్సీఎల్టీ పరిధిలో బిల్ట్ సమస్య ఉండగా కంపెనీని ఎవరు పట్టించుకోకపోవడంతో బిల్ట్‌లోని విలువైన వేల కోట్ల ఆస్తి దొంగలపాలైందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న కంపెనీలు మూతపడి కార్మికులు రోడ్డున పడుతుంటే బీఆర్ఎస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లోని వైజాగ్ స్టీల్ ఫ్యాక్టరీ కొనడానికి బిడ్ వేసే ప్రయత్నాలు చేయడం చూస్తుంటే ' ఉట్టి కెగరలేని అమ్మ స్వర్గానికి ఎగిరిందనే సామెత' గుర్తుకొస్తుందని ప్రభుత్వ తీరును ఎద్దేవా చేశారు. బిల్ట్ మూతపడ్డ నాటి నుండి తిండకి లేని జీవితాలు గడుపుతున్న కార్మికులు ' పూలమ్మిన చోట కట్టెలమ్మ పరిస్థితి'లోకి నెట్టివేయబడ్డారని ఆవేదన వ్యక్తం చెందారు. ఇప్పటికైనా బిల్ట్ కార్మికులు చావో రేవో తేల్చుకోవాల్సిన పరిస్థితి ఉందని హక్కుల సాధనకు ఈ నెల 25న ఏపీఆర్ ఆదర్శ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యూనియన్ అధ్యక్షుడు బొక్క బాబూరావు, ప్రధానకార్యదర్శి కె.వెంకటాచారి, గులగట్టు విజయరావు, బదావత్ నర్సయ్య, కాసుల అశోక్, భద్రయ్య, సురేష్, నాయకులు పాల్గొన్నారు.

రజక సంఘం సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-నెల్లికుదురు

రజకుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ప్రభుత్వం కషి చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు వారి పల్లి ఉప్పలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండల కేంద్రంలోని రజకులతో కలిసి గోడ పత్రికను శనివారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు గ్రామ శాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య తెలంగాణ రజక వత్తిదారుల సంఘం మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ పున్నం సారయ్య, తొర్రూర్ మండల కార్యదర్శి పొడకంటి శేఖర్ జిల్లా నాయకులు వారి పెల్లి పూర్ణచందర్ సట్ల యాకయ్య కందగట్ల ఈశ్వర్ వారి పెల్లి లక్ష్మయ్య శ్రీను మల్లయ్య యాకన్న తదితరుకు పాల్గొన్నారు

దళారీ వ్యవస్థ నిర్మూలన ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-లింగాలగణపురం

దళారీ వ్యవస్థ నుంచి రైతాంగాన్ని రైతులను కాపాడేందుకు రైతుకు అందు బాటులో ప్రభుత్వము ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దళారీ వ్యవస్థ నిర్మూలన దేహంగా సీఎం కేసీఆర్ అహర్నిశలు పడుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు శనివారం మండలంలోని నెల్లుట్ల, వనపర్తి, మండ ల కేంద్రంలో, ఐకెపి, పిఏసిఎస్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధ్యానం కోనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యా సంగిలో రైతులు పండించిన ప్రతి గింజలను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నా రు. రైతులు అధైర్యపడవద్దని దళారులను నమ్మి మోస పోవద్దన్నారు. నాణ్యమైన ధ్యానం తీసుకుని వచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, సర్పంచ్ శ్రీధర్, గణపతి, విజయమనోహర్ ,చైర్మన్ లు శ్రీశైలం, ఉపేందర్, మార్కెట్ డైరెక్టర్ ఆంజనేయులు, మధు, బాలమల్లు ,మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, నాగేందర్ భాగ్యలక్ష్మి, శ్రీవారి, గంగధర్, విష్ణు, అధికారులు పాల్గొన్నారు.